# ప్రజా కలం

https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక



ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



శుక్రవారం | 21-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 323, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada




## ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా
# రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన లెప్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా
- రేఖా గుప్తాతోపాటు ఆరుగురు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. రేఖా గుప్తాతో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా.. హిందీలో ప్రమాణం చేశారు. సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, రవీంద్ర ఇంద్రరాజ్, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, పంకజ్ సింగ్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారురామ్‌లీలా మైదానంలో ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది.. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోపాటు.. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, పలువురు డిప్యూటీ సీఎంల హాజరయ్యారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.. ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. పవన్ కల్యాణ్, చంద్రబాబుతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు.. సీఎం రేఖా గుప్తా బిజెపి నుంచి ఢిల్లీకి నాల్గో ముఖ్యమంత్రిగా, కేంద్ర పాలిత ప్రాంతానికి నాల్గో మహిళా ముఖ్యమంత్రి. ఆమె కంటే ముందు బ్రహ్మ ప్రకాష్ యాదవ్, గుర్ముఖ్ నిహాల్ సింగ్, మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్,

తరువాయి 2వ పేజీలో...

## బీఆర్ఎస్ హయాంలోనే
# జల దోపిడీ

డిండి, ఎస్సెల్బీసీ ప్రాజెక్టులను పండబెట్టిండ్రు

అందరి జీవితాలు తాకట్టు పెట్టి కాళేశ్వరం కట్టారు

ఇప్పుడు మేడిగడ్డ ఒక్క పిల్లరే కుంగిందంటున్రు

కాళేశ్వరంతో ఒక్క ఎకరా కూడా తడవలేదు

కాంగ్రెస్ సర్కారుపై హరీశ్ బురద చల్లుతానంటే కుదురదు

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

20 నెలల తర్వాత ఎస్ఎల్బీసీ టన్నెల్ ఎట్లుంటదో చూపిస్తం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):

వైఎస్ జగన్మోహన్ రెడ్డి దోస్తానా కోసం కేసీఆర్ కృష్ణా జలాలను తాకట్టు పెట్టా డని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ సర్కారుపై మాజీ మంత్రి హరీశ్ రావు బురద చల్లుతానంటే కుదరని అన్నారు. ఇవాళ జలసౌధలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్.. పోతిరెడ్డి పాడు ద్వారా నీళ్లను ఎత్తుకుపోయేలా చేశార న్నార. ముచ్చుమర్రి, రాయలసీమ ప్రాజెక్టులు బీఆర్ఎస్ హయాంలోనే వచ్చాయని చెప్పారు. బీ ఆర్ఎస్ పాలించిన పదేండ్లలో 1200 టీఎంసీల కృష్ణా జలాలు శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్క తరలిపోయాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా ఎక్కువ దోపిడీ బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీల కేటాయింపు ఉన్నా.. ఏనాడూ 190 టీఎంసీలు కూడా వాడుకోలేదని చెప్పారు. ఆన్గోయింగ్ ప్రాజెక్టులను బీఆర్ఎస్ పూర్తి చేసి ఉంటే 240 టీఎంసీలు వచ్చి 25 లక్షల కుటుంబాలకు మేలు జరిగేదని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...



## కేసీఆర్ ఫ్యామిలీ అక్రమాలు బయటపెడితే
# చంపేస్తారా?

## హత్యా రాజకీయాలే మీ గ్రాఫా?

## రాజలింగమూర్తి హత్యను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి

కేసు విచారణను సీబీసీఐడీకి అప్పగించాలి

కేసీఆర్తో కిరాయి హత్యలు చేయించడం తప్ప ఇంకా ఏం కాదు

పదేండ్లు దోచుకొని ఇప్పుడు హత్యలకు దిగుతున్నారా

వామన్ రావు దంపతులను చంపినోళ్లకే మీరు టికెట్ ఇవ్వలే

గండ్ర వెంకటరమణారెడ్డే హత్య చేయించాడు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్

2లో

## నిరుద్యోగులకు అండగా
# కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి
- అందరిలో కెల్లా మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



2లో

## హరీశ్‌కు, నాకు
# సంబంధం లేదు

రాజలింగమూర్తి హత్యను ఖండిస్తున్న
సీబీఐతో విచారణ చేయించండి
మంత్రి కోమటిరెడ్డివి నిరాధార ఆరోపణలు
మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):

భూపాలపల్లికి చెందిన నాగ వెల్లి రాజలింగమూర్తి హత్య కేసును సీబీఐతో విచారణ చేయించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ హత్యను బీఆర్ఎస్ పార్టీపై కేసీఆర్,హరీష్ రావు,నాపైన నెపం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి కోమటరెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రాజలింగమూర్తి వేసిన కేసుపై హైకోర్టులో విచారణ జరుగుతోందన్నారు. ఆయన హత్య వెనుక భూ వివాదాలు కారణమని తెలుస్తోందని చెప్పారు. మృతుడి పై భూ వివాదాల ఆరో పణలు ఉన్నాయని, రౌడీ షీట్ కూడా ఉందని చెప్పారు. ఈ ఘటనతో బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. కొంతమంది వ్యక్తులు ప్రేరేపించి రాజలింగ మూర్తి భార్యతో మాట్లాడించారని ఆరోపించా రు. మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి కి మతి భ్రమించిందన్నారు. బట్ట గాల్చి మీద వేసే ప్ర యత్నం చేస్తున్నారని చెప్పారు. ఆయన పూటకో మాట మాట్లాడుతారని అన్నారు. పోలీసులు ని ష్పాక్షిక విచారణ జరిపి దోషులను కఠినంగా శి క్షించాలని అన్నారు. కాంగ్రెస్ నేతలు కుటిల రా జకీయాలు మానుకుంటే మంచిదని చెప్పారు.

## రాయికల్ మండలంలో
## ఇసుక అక్రమ
# వేలం పాట!

- వీడీసీ ఆధ్వర్యంలో
- రూ. 4.50 లక్షలకు టెండర్..?
- ఇష్టారాజ్యంగా మారిన ఇసుక అక్రమ వ్యాపారం
- పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు



రాయికల్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) : ప్రభుత్వం ఎన్ని రకాల చట్టాలు తెచ్చినా, ఎన్ని సంస్కరణలు చేసినా గ్రామాల్లో మాత్రం అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు. ఇసుకను ఆన్ లైన్ పద్ధతిలో కొనుగోలు చేయాల్సి ఉండగా ఇక్కడ అలాంటి పరిస్థితి ఏమి కనిపించడం లేదు. గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇష్టానుసారంగా ఇసుక వేలం పాటలు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమ సంపాదనయే లక్ష్యంగా వీడీసీ నేతలు పెత్తనం చెలాయిస్తున్నారు. బహిరంగంగానే అక్రమ ఇసుక వేలం పాటలు నిర్వహిస్తూ గ్రామాభివృద్ధి పేరిట వసూళ్ళకు పాల్పడుతున్నారు.

తరువాయి 2వ పేజీలో...

## మూడు స్థానాల్లో
# బీజేపీదే గెలుపు

## కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి):

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుస్తారిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ ,బిఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీగా పోటీ చేస్తే ధైర్యం లేదు. అందుకే తెర వెనుక నాటకాలు ఆడుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు మూడు డీఏ లను పెండింగ్ పెట్టింది...కాంగ్రెస్ ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్ పెట్టింది. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి ఇస్తా అని హామీ ని అమలు చేయడం లేదు. రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్న సంవత్సరం పూర్తి రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేసే ఉంటే అశోక్ నగర్ లైబ్రరీ రావాలి. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చేయకపోవడంతో పేద విద్యార్థుల బాధ పడుతున్నారు. పేద విద్యార్థులకు ఇస్తాను అన్న విద్య భరోసా కార్డు ఇవ్వలేదు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 317 జీవో తెచ్చి ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టింది.రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఏ ఒక హామీ కూడా అమలు చేయడం లేదు. మార్పు పేరుతో అధికారం లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం..ప్రజలకు ఎలాంటి మార్పు రాలేదు.బి ఆర్ ఎస్ పార్టీ స్థానంలో కాంగ్రెస్ పార్టీ వచ్చింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే దోపిడీ చూశాం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దోపిడీ చూస్తున్నాం.. కనీసం పార్టీ కి కానీ పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ పోటీ చేసే దౌర్భాగ్యం పరిస్థితి తెలంగాణలో ఉందని ఎమ్మెల్యే దానం నాగేందర్ ను ఉద్దేశిస్తూ అన్నారు.



## లోక్‌పాల్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు..

- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు..!

2లో

# రేవంత్‌తో కలిసి ధర్నాకు రెడీ

ఏపీ జలదోపిడీని కట్టడి చేయాలి - ఆ రాష్ట్రానికి రోజుకు 10 వేల క్యూసెక్కుల కృష్ణా నీళ్లు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఇది కనిపిస్తలేదా? - కాంగ్రెస్‌కు సోయి లేదు.. బీజేపీకి పట్టింపు లేదు

కుడి కాల్వ నుంచి నీటి విడుదల ఆపాలి - లేకుంటే హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు

మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్



హైదరాబాద్: కృష్ణ జలాల్లో రోజుకు 10 వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుపోతుంటే కాంగ్రెస్ నాయకులు విగ్రహాల్లా చూస్తున్నారని మాజీ నీ టిపారుదలశాఖ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. నీటి విడుదలను ఆపని పక్షంలో హైద రాబాద్ కు తాగునీటి కష్టాలు తప్పవని అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటా కోంస ప్రధాన మంత్రి కార్యాలయం వద్ద ధర్నా చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వెళ్లేం దుకు బీఆర్ఎస్ సిద్ధమన్నారు. శిష్యుడు రేవంత్ తెలంగాణ సీఎంగా ఉన్నందునే చంద్రబాబు యథేచ్ఛగా నీటిని తరలించుకుపోతున్నారని విమర్శించారు. ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. పార్ల మెంటులో కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు నోరెత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు మొద్దు నిద్రపోతోందని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ గొంతు మూగబోయిందని అన్నారు. సాగర్ కుడి కాలువ నుంచి నటి విడుదలను ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. కృష్ణా జలాల విషయంలో ఢిల్లీలో పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. 'తెలంగాణకు నీళ్ళు తెస్తారా? చంద్రబాబు ఒత్తడికి తలొగ్గుతారా?' అనే ప్రశ్నకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పా లని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. ఏపీ కృష్ణా జలాలను దోచుకెళ్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాల్లో ఎలా కోత పెట్టాలా..? అని ఆలోచి స్తున్నారని అన్నారు. రాష్ట్ర హక్కులను తాకట్టుపె ట్టేందుకు ప్రజలు మిమ్మల్ని గెలిపించారా..? అని ప్రశ్నించారు. చేతకాక చేవచచ్చిన ప్రభుత్వంరా ష్ట్రంలో ఉందన్నారు. ఏపీ 650 టీఎంసీల నీళ్లను వాడుకుందని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఆధీనంలోకి తీసుకోవడం లో తెలంగాణ ప్రభుత్వం ఫెయిలైందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చంద్రబాబును, కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే దమ్ము లేదని అన్నారు. కృష్ణా జలాల్లో 650 టీఎంసీలును ఏపీ ఇప్పటి వరకు వాడుకుందని ఆ రాష్ట్రానికి వెళ్లాల్సింది కేవలం 9 టీఎంసీలేని అన్నారు. తెలంగాణకు 123 టీఎంసీలు రావాల్సి ఉందని చెప్పారు. అయితే కృష్ణా నదిలో ప్రస్తుతం కేవలం 100 టీఎంసీల నీరు మాత్రమే ఉందని అన్నారు. ఆ నీళ్లను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీకి వదులుకుందని విమర్శించారు.

## బీఆర్ఎస్ హయాంలోనే
# జల దోపిడీ

మొదటి పేజీ తరువాయి...

730 టీఎంసీల కృష్ణా జలాలను తెచ్చేందుకు తాము కృషి చేస్తు న్నామని మంత్రి చెప్పారు. 2016లో ఏపీ సీఎం చంద్రబాబు, కేసీఆర్ లు 512:299కి ఒప్పుకొని సంతకాలు చేశారని చెప్పారు. 2017లో ఏపీ ముచ్చుమర్రి కెపాసిటీ 350 క్యూసెక్కుల నుంచి 6500 క్యూసెక్కులకు పెంచింది బీఆర్ఎస్ సర్కారేనని అన్నారు. రాష్ట్రం రాకముందు ఏపీ రోజూ 4.2 టీఎంసీలను శ్రీశైలం నుంచి తీసుకె ళ్తే.. బీఆర్ఎస్ హయాంలో 9.6 టీఎంసీలకు పెం చుకున్నదని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి ఇచ్చేస్తామని 2021, 2022లో ఒప్పుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఎస్సెల్బీసీ, డిండి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదో హరీశ్ రావు సమాధానం చె ప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లా డుతూ.. కేసీఆర్ దక్షిణ తె లంగాణకు తీరని అన్యాయం చేశారన్నారు. నల్ల గొండ, పాలమూరు, ఖమ్మం జిల్లాల ప్రాజెక్టులను ఎండబెట్టారని విమర్శించారు. 20 నెలల తర్వాత ఎస్ఎల్బీసీ ఎట్ల ఉంటదో చూపిస్తామని చెప్పారు.

## ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా
# రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి...

షీలా దీక్షిత్, అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఢిల్లీకి ముఖ్యమంత్రులుగా పని చేశారు. ప్రకాష్ యాదవ్, నిహాల్ సింగ్, షీలా దీక్షిత్ కాంగ్రెస్ నుంచి సీఎంలు అయితే కేజ్రీవాల్, అతిషి ఆప్ నుంచి ముఖ్యమంత్రులు అయ్యారు. మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ బిజెపి నుంచి సీఎం సీటులో కూర్చొన్నారు. ఇందులో ఒక్క షీలా దీక్షిత్ మాత్రమే మూడు పర్యాయాలు పదవీ కాలంం పూర్తి చేసుకున్నారు. తర్వాత కేజ్రీవాల్ ఒకరు మాత్రమే ఐదేళ్లు పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. మిగతా వాళ్లు ఎవరూ ఐదేళ్ల కాలం పదవిలో ఉ ండలేకపోయారు. రేఖ గుప్తా తర్వాత ఇతర క్యాబినెట్ సభ్యులతో ఒఉ వినయ్ కుమార్ సక్సేనా పదవీ ప్రమాణం చేయించారు. రేఖ గుప్తా తర్వాత పర్వేష్ వర్మ ఢిల్లీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా ఆశిష్ సూద్ ప్రమాణ స్వీకారం చేశారు. మంజీందర్ సింగ్ సిర్సా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రవీందర్ సింగ్ ఇంద్రాజ్ కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత కపిల్ మిశ్రా, పంకజ్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వారందరి పేర్లను ఈ ఉదయం ప్రకటించారు. ప్రమాణ స్వీకారం తర్వాత, ప్రతి ఒక్కరి మంత్రిత్వ శాఖలు నిర్ణయిస్తారు. బిజెపి తన మంత్రివర్గంలో జాట్‌లు, పంజాబీలు, పూర్వాంచల్ నాయకులను తీసుకునేలా జాగ్రత్తలు తీసుకుంది.

షాలిమార్ బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తా గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉన్నారు. హర్యానాలోని జింద్ జిల్లాలో జన్మించిన ఈమె రెండేళ్ల వయసులోనే కుటుంబంతో కలిసి ఢిల్లీలో స్థిరపడ్డారు. తండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగి. 1993లో దౌలత్ రామ్ కళాశాలలో చదువుతూ ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులయ్యారు. ంఃఐఖలో చేరారు. అలా వివిధ పదవుల్లో పని చేశారు. ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (ఆజూఇ)కి 1995 నుంచి 1996 వరకు జనరల్ సెక్రటరీగా పని చేశారు. 1996 నుంచి 1997 వరకు అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. 2002లో బిజెపిలో చేరి త్వరగా ఎదిగి భారతీయ జనతా యువ మోర్చా ఢిల్లీ యూనిట్ కార్యదర్శి అయ్యారు. 2005 వరకు ఆ సంస్థ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ఢిల్లీ బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, బిజెపి మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మహిళా మోర్చా జాతీయ ఇన్‌ఛార్జ్‌తో సహా వివిధ పదవులు చేపట్టారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కూడా ఉన్నారు. 2015లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఆప్ అభ్యర్థి బందన కుమారి చేతిలో ఓడిపోయారు. 2020లో ఆమె మళ్లీ పోటీ చేసినా అదే ఫలితం వచ్చింది. 2022లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ వార్డు నుంచి విజయం సాధించారు. తరువాత మేయర్ ఎన్నికకు నామినేట్ అయ్యారు. ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ చేతిలో ఓడిపోయారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీటు వచ్చింది. మరోసారి బందన కుమారిపై పోటీ చేశారు. 29,595 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆమెకు ఇద్దరు పిల్లలు. కుమార్తె ఆస్ట్రేలియాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్నారు. కుమారుడు తమిళనాడులోని వెల్లూరులో ఇంజనీరింగ్ డిగ్రీ చదువుతున్నాడు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలుంటే ఏకంగా 48 చోట్ల ఃఏఖ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అద్భుతమైన విజయం తర్వాత ఢిల్లీ అఓగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై చాలా చర్చలే జరిగాయి.

### కేసీఆర్ ఫ్యామిలీ అక్రమాలు బయటపెడితే
# చంపేస్తారా?
### హత్యా రాజకీయాలే మీ గ్రాఫా?



## రాజలింగమూర్తి హత్యను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి

**కేసు విచారణను సీబీసీఐడీకి అప్పగించాలి**

**కేసీఆర్తో కిరాయి హత్యలు చేయించడం తప్ప ఇంకా ఏం కాదు**

**పదేండ్లు దోచుకొని ఇప్పుడు హత్యలకు దిగుతున్నారా**

**వామన్ రావు దంపతులను చంపినోళ్లకే మీరు టికెట్ ఇవ్వలే**

**గండ్ర వెంకటరమణారెడ్డే హత్య చేయించాడు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్**

హైదరాబాద్: బీఆర్ఎస్ దోపిడీని ప్రశ్నించిన రాజలింగమూర్తిని దారుణంగా హత్య చేశారని, ఈ హత్య వెనుక మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హస్తం ఉందని, ఆయనే కిరాయి గూండాలతో మర్డర్ చేయించారని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఫ్యామిలీ అక్రమాలను బయటపెడితే చంపేస్తారా..? అని ప్రశ్నించారు. పదేండ్లు దోచుకున్న బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు హత్యా రాజకీయాలు ప్రారంభించిందని అన్నారు. రాజలింగమూర్తి హత్య కేసును సీబీసీఐడీ విచారణకు అప్పగించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు సత్వరమే శిక్ష పడేలా చూడాలని అన్నారు. తెలంగాణలో హత్యా రాజకీయాలకు తావు లేదని అన్నారు. కా ళేశ్వరంలో కేసీఆర్ కు దోషిగా శిక్ష పడుతుందని కేసీఆర్, కేటీఆర్ హత్య చేయించారని రాజలిం గమూర్తి కూతురు, భార్య చెబుతున్నారని ఆరో పించారు. అడ్వొకేట్ వామన్ రావు దంపతుల హత్య కేసులో నిందితులకు బీఆర్ఎస్ టికెట్ ఇచ్చిందని మంత్రి గుర్తు చేశారు. వరంగల్ లో ఎంపీడీవోను బీఆర్ఎస్ వాళ్లే హత్య చేశారని అప్పటి సీపీ రంగనాథ్ చెప్పారని గుర్తు చేశారు. లగచర్లలోనూ కలెక్టర్ పై హత్యా యత్నానికి పాల్పడింది బీఆర్ఎస్ కు చెందిన సురేశ్ అని అన్నారు. ఆయనపై రౌడీ షీట్ ఉందని అన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగకుండా ఉండటమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్ అంటున్నారని, హత్యలు రా జకీయాలే మీ గ్రాఫా..? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. కిరాయి హత్యలు చేయించడం తప్ప కేసీఆర్ తో ఏమీ కాదని అన్నారు. రాజ లింగమూర్తి హత్యలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, గండ్ర వెంకటరమణారెడ్డి పాత్ర కీలకంగా ఉందని ఆరోపించారు.

### నిరుద్యోగులకు అండగా
# కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి
- అందరిలో కెల్లా మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



రాయికల్ ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండే నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ రూపొందించి ఉద్యోగాల భర్తీ చేపట్టిందని విద్యావంతులైన పట్టభద్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో మనం ఆశించిన ఫలితాన్ని పొందలేక కొంత నిరాశ చెందాం తర్వాత మీ అందరి సూచనలతో సహకారంతో రాజకీయాలకు అతీతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు. పట్టభద్రులు అంటే మేధావులు ఉద్యోగులు ఉపాధ్యాయులు నిరుద్యోగ యువత మేధావులు ప్రాతినిధ్యం వహించే ఎన్నిక పట్టభద్రుల ఎన్నికలన్నారు. సాధారణ ఎన్నికలు అంటే ఆర్థిక భారంతో ముడిపడి ఉంటుంది కానీ మనం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 42 నియోజకవర్గాల్లో మనం ఓట్లు సంపాదించి మొదటి ప్రాధాన్యత క్రమంలో గెలుపొందడం జరిగిందని గుర్తు చేశారు. నేను 1981వ సంవత్సరంలో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాను ఆనాటి నుండి ఈనాటి వరకు నాలుగు దశాబ్దాల కాలం నుండి ప్రజా సేవలో ఉంటున్నానని తాను ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలో ఉంటాను అన్నారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం రాకపోవడంతో ఇప్పుడున్న శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేయడం కొంతవరకు వయస్సు, ఆర్థికమైన సమస్యల వలన పోటీ చేయడానికి ధైర్యం చాలా లేదని భావోద్వేగానికి గురయ్యారు. ఉన్న అభ్యర్థుల్లో అందరికంటే మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూచించారు. మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉండేవారని గతంలో విద్య కోసం గుంటూరు, నెల్లూరు వైపు వెళ్లే వారిమి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కూడా గుంటూరు వెళ్లి చదివారని తెలిపారు. అలాంటి సమయంలో తెలంగాణ ప్రాంత ప్రజలకు నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన విద్యను అందించాడని అన్నారు.

మన ప్రత్యర్థి పార్టీ బిజెపి పార్టీ ఆ పార్టీకి కొన్ని సైద్ధాంతిక సిద్ధాంతాలు మతతత్వ విధానాలు, ఆయన ఓ వ్యాపారవేత్త, ఒక రియల్ ఎస్టేట్ ఆయన ఓ విద్యావంతుడు కాదు విద్యావంతులను తీర్చిదిద్దలేదని విమర్శించారు. మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి తన గెలుపు కోసం శాయశక్తుల పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మాజీ సర్పంచులు ఎద్దండి భూమ రెడ్డి, తంగేళ్ల రమేష్, అత్తినేని గంగారెడ్డి, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, తలారి రాజేష్, ఎద్దండి దివాకర్, బాపురపు నరసయ్య, హరీష్ రావు, గంగారెడ్డి, రాజీవ్, శివ, సంతోష్, సాగర్, జలపతి తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో ఇసుక అక్రమ వేలం పాట!

మొదటి పేజీ తరువాయి...

వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఓ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరిపోతున్నాయి. ధనార్జనయే లక్ష్యంగా అక్రమ వ్యాపారాలను ప్రోత్సహిస్తూ వసులకు పాల్పడుతున్నారు. ప్రధానంగా అక్రమ ఇసుక వ్యాపారంతో పాటు బెల్ట్ షాపులను సైతం ప్రోత్సహిస్తూ ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల రాయికల్ మండలం ఓ గ్రామంలో గల పెద్ద వాగు వద్ద గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అక్రమ ఇసుక రవాణా కోసం టెండర్లు నిర్వహించినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రూ. 4.50 లక్షలకు అక్రమ ఇసుక వ్యాపారం కోసం టెండర్ నిర్వహించినట్లు తెలిసింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అంత మొత్తాన్ని చెల్లించి టెండర్ దక్కించుకున్నట్లు సమాచారం. వచ్చే ఆరు నెలల పాటు ఇసుకను విచ్చలవిడిగా విక్రయించుకోవడానికి వేలం పాటలు నిర్వహించినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారంలో ఇటు పోలీసులు, అటు సంబంధిత శాఖ అధికారుల కళ్ళు కప్పి మరి అక్రమ ఇసుక రవాణాను జరుపుతున్నట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సదరు గ్రామంలోనే కాకుండా అక్కడి నుండి రాయికల్ వైపు, రామాజీపేట వైపు, జగిత్యాల వైపు ఇలా ఇతర ప్రాంతాలకు సైతం ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో ప్రాంతాన్ని బట్టి ఒక్కో ట్రిప్పుకు ఒక్కో రేటును ఫిక్స్ చేసి మరి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ముందస్తుగానే మామూలు సైతం అందిస్తున్నట్లు గ్రామంలో జోరుగా చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా పోలీసులు సైతం అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడానికి అవసరమైన దృష్టి సారించడం లేదన్న విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. అక్రమంగా ఇసుక రవాణా జరుపుతుండడంతో ప్రభుత్వానికి రావలసిన ఆదాయంలో భారీగా గండి పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో గ్రామాభివృద్ధి పేరిట అక్రమ వ్యాపారాలకు వేలం పాటలు నిర్వహించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి లో హైపవర్ కమిటీ వేతనాల అమలు కోసం
# ఉద్యమాలు నిర్వహిస్తాం

### - జి.ఓ.22 విడుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి

- రాజకీయ జోక్యం తో సింగరేణి అవినీతి సంస్థ గా మారింది
- రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం 'సేవ్ సింగరేణి' పేరు తో ఉద్యమం చేపడతాం
- ఏఐటియుసి సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ లు




గోదావరిఖని, ఫిబ్రవరి 18: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించె విధంగా వాటి అమలు కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా లో అమలు చేస్తున్న హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించడం లేదని దీని అమలు కోసం సింగరేణి పై ఒత్తిడి పెంచేందుకు ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని వారు పేర్కొన్నారు, అదేవిధంగా సివిక్, ఇతర విభాగాల లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు కనీస వేతనాల చట్టం అమలు కోసం ప్రవేశ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జీ.ఓ 22 కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఏఐటియుసి కృషి చేస్తుందని పేర్కొన్నారు. సింగరేణి లో దాదాపు ముప్పై వేల మంది కాంట్రాక్టు కార్మికులు పర్మనెంట్ కార్మికుల తో సమానం గా పని చేస్తున్నారని, వారికి చట్ట ప్రకారం చెల్లించాల్సిన వేతనాలు సింగరేణి యాజమాన్యం చెల్లించడం లేదని, కార్మికులు శ్రమ దోపిడి కి గురవుతున్నారని వారు ఆరోపించారు. సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు, జీ.ఓ 22 కోసం ఏఐటియుసి పోరాటం చేస్తుందని పేర్కొన్నారు, కాంట్రాక్టు కార్మికులు ఏఐటియుసి ఇచ్చే పోరాట కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తమ న్యాయమైన హక్కుల ను సాధించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి లో విపరీతంగా రాజకీయ జోక్యం పెరగడంతో సంస్థ అవినీతి మయమైందని ఆరోపించారు. అదేవిధంగా సింగరేణి లో రాజకీయ జోక్యానికి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం సేవ్ సింగరేణి'పేరుతో ఉద్యమం చేపట్టి కార్మికుల ను చైతన్య పరుస్తామని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు కన్నం లక్ష్మి నారాయణ, సిర్ర మల్లికార్జున్, పడాల కనకరాజు, సిరిసిల్ల మల్లేష్, వీరగోని మల్లయ్య, ఉప్పులేటి తిరుపతి, సూర్య, వినయ్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌పాల్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు

### - కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు..!



న్యూ డిల్లీ ఫిబ్రవరి 20 : హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందని పేర్కొంటూ లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. లోక్‌పాల్ ఇచ్చిన ఆదేశాలపై ఈ సందర్భంగా సుప్రీంకోర్టు అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తం చేసింది. ఇది చాలా ఆందోళనకరమైన విషయమని పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తిపై వచ్చిన ఫిర్యాదును లోక్‌పాల్ విచారించింది. లోకాయుక్త చట్టం 2013 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందంటూ జనవరి 27న ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. లోక్‌పాల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చిన కోర్టు.. సదరు హైకోర్టు న్యాయమూర్తి పేరును బహిర్గతం చేయొద్దని, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ఆదేశించింది. న్యాయమూర్తి పేరును గోప్యంగా ఉంచాలని ఫిర్యాదుదారుడికి స్పష్టం చేసింది. కేసు విచారణను మార్చి 18 వరకు వాయిదా వేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు. హైకోర్టు న్యాయమూర్తులు లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013 పరిధిలోకి ఎప్పటికీ రారని స్పష్టం చేశారు. జనవరి 27న, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్ నేతృత్వంలోని లోక్‌పాల్ తన ఉత్తర్వులో లోక్‌పాల్ చట్టం ప్రకారం.. హైకోర్టు న్యాయమూర్తులు కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. ఓ ఫిర్యాదుపై విచారణ సందర్భంగా ఆదేశాల్లో పేర్కొన్నారు. ఒక ప్రైవేట్ కంపెనీకి సంబంధించిన కేసులో సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి అదనపు జిల్లా న్యాయమూర్తి, మరొక హైకోర్టు న్యాయమూర్తిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. లోక్‌పాల్ ఆదేశాలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ జరుపుతున్నది. లోక్‌పాల్ వివరణ సైతం కోరింది.



# సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రం

## - సేవాలాల్ ఆలయం బంజారాలకు ఇచ్చే గౌరవం: గుగులోత్ పంతు
## - ఈ ఆధ్యాత్మిక కేంద్రం అన్ని వర్గాల వారి ఐక్యతకు ప్రతీక: బీపీ నాయక్
## - ఈ ఆలయం పర్యాటక పుణ్యక్షేత్రం అవుతుంది: బానోతు కొండ

బోనకల్ ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి)

స్థానిక మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి మండల కేంద్రంలో స్థలాన్ని కేటాయించాలని మండల రెవెన్యూ అధికారి అనిశెట్టి పున్నం చందర్ కు వినతి పత్రాన్ని సమర్పించిన బంజారా సమాజ్ ఐక్యవేదిక నాయకులు. బంజారా జేఏసీ నాయకులు పెద్దలు గుగులోత్ పంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మాజీ వార్డు సభ్యులు బాదావత్ హుస్సేన్ చేతుల మీదుగా వినతి పత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా బీపీ నాయక్ ముందుగా తీర్మాన వినతి ప్రతిని చదివి వినిపించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం. ఆయన బంజారా సమాజానికి చేసిన సేవలు మరియు మార్గదర్శకత్వం బంజారాల జీవనోద్ధరణలో కీలకపాత్ర పోషించాయని. ఆయనను గౌరవించేందుకు మరియు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిపేందుకు బోనకల్ మండల కేంద్రంలో ఆలయ నిర్మాణం, బంజారా భవన్ నిర్మాణం చేపట్టాలని బంజారాల ఐక్య కమిటి తీర్మానం చేయడం జరిగిందని, ఈ నిర్మాణం కోసం బోనకల్ మండల కేంద్రంలో తగిన స్థలాన్ని ప్రభుత్వ భూమి నుండి వెంటనే కేటాయించవలసిందిగా వినమ్ర విజ్ఞప్తి చేశారు . ఆలయ నిర్మాణం ద్వారా బంజారా సమాజం సాంస్కృతిక పరిరక్షణకు మరియు భవిష్యత్ తరాల ఐక్యతకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ ఆలయం పుణ్య క్షేత్రంగా నిలవడమే కాకుండా, ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు ఒక ఆధ్యాత్మిక కేంద్రమవుతుంది. ఇది బంజారా సమాజం మాత్రమే కాకుండా, మొత్తం సమాజానికి ఐక్యత, శాంతి, మరియు సమగ్రాభివృద్ధి యొక్క ప్రతీక అవుతుందని, కావున, మా ఈ వినతిని అత్యవసరంగా పరిగణించి భూమి కేటాయింపుకు మీ అనుమతి ఇచ్చి, తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో గారిని కోరారు.

ఈ అంశం పైన గ్రామ పెద్దలు, పలు పార్టీ నాయకులు, మేధావి వర్గాలతో సమాలోచనలు చేసి భూ కేటాయింపులు త్వరగా జరిగేందుకు కృషి చేస్తామని, అందరితో సమిష్టిగా సమన్వయం చేస్తూ ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ సమితి అధ్యక్షుడు గుగులోత్ కిషోర్, ఉపాధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్, బంజారా పెద్దలు బానోత్ శ్రీనివాసరావు, భూక్యా సైదా, గుగులోత్ శ్రీను, బాదావత్ గాంగు, గుగులోతు నరేష్, బాణోత్ శివలా, హుసేన్, లావూరి వెంకటేశ్వర్లు, బానోతు మురళి, గుగులోతు స్వామి, గుగులోత్ నగేష్,ధారావతు వెంకటేశ్వరరావు, జర్పులా శివకృష్ణ , నూనవత్ శ్రీను, తేజవత్ సక్రు తదితర నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ఏసీపీకి పట్టుబడ్డ ల్యాండ్ సర్వేయర్

పెద్దపల్లి,ఫిబ్రవరి 20 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మంథని రెవెన్యూ ల్యాండ్ సర్వేర్ పై ఏసీబీ దాడులతో కలకలం రేగింది. భూమి సర్వే రిపోర్ట్ కోసం డబ్బులు డిమాండ్ చేసిన ల్యాండ్ సర్వేయర్ రెడ్ హ్యాండెడ్ గా గురువారం రాత్రి ఏసీబీకి చిక్కాడు. బాధితుడ,ఏసీబీ డిఎస్పి వివి రమణమూర్తి వెల్లడించిన వివరాల ప్రకారం మంథని మండలం రెవెన్యూ సర్వేర్ గా పని చేస్తున్న జాటోతు గణేష్ మంథని రెవెన్యూ గ్రామ శివారులోని రెడ్డి చెరువు వద్ద 814 /డి /1, 815/సి సర్వే నెంబర్ల ఒక ఎకరం భూమిని కొలిచేందుకు రైతు సువర్ణ క్రాంతి దగ్గర రూ. 17వేల డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 5న 9వేల రూపాయలు తీసుకున్నాడు. మళ్లీ డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఏసీబీ ని ఆశ్రయించాడు. మరో మూడు వేలు రెండవ వాయిదాగా గురువారం ఇస్తానని ఫోన్ చేయగా సర్వేయర్ ఆఫీసుకు కాకుండా బస్టాండ్ కు రమ్మని బాధితునికి చెప్పాడు. దీంతో బాధితుడు రూ. 3 వేల రూపాయలు బస్టాండ్ లో సర్వేయర్ గణేష్ కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు తిరుపతి,కృష్ణ కుమార్,హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, కానిస్టేబుల్ శ్రీకాంత్,హెూంగార్డులు అశోక్,సంతోష్ లు ఉన్నారు.




**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండరు ప్రకటన నం. RESC/EL/TN/24-25/12 తేది: 19.02.2025** PUB/0185

భారత రాష్ట్రపతి తరపున, డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, రైల్వే విద్యుదీకరణ,సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు (ఆన్‌లైన్)కోరుతున్నారు.

**1 టెండరు నం.** RESC-EL-Trshed-25-26/01 **పని వివరణ:** దక్షిణ మధ్య రైల్వే క్రింద అనుబంధ పిఎస్ఐ ఎక్విప్‌మెంట్స్ మరియు కంట్రోల్ రిలే ప్యానెల్‌తోపాటు ఎన్ఇడి మరియు కెసిజి వద్ద ఒక్కొక్క ఒక నంబర్ 25 కెవి సింగిల్ పోల్ సర్క్యూట్ బ్రేకర్, టెండరు వైర్‌తోపాటు 02 నంబర్ల ట్రిప్ అటెన్షన్ షెడ్స్‌లో 25 కెవి ఓహెచ్ఇ కొరకు డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. **సుమారు విలువ:** రూ. 1,91,79,111.17, **ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సిన బయానా:** రూ. 2,45,900/-, **పూర్తి చేయాల్సిన కాలం:** 06 నెలలు (ఆరు నెలలు), **టెండరు తెరచు ప్రదేశం:** సికింద్రాబాద్.

**2. టెండరు నం:** RESCEL-TShed-Gen-25-26-02 **పని వివరణ:** దక్షిణ మధ్య రైల్వే క్రింద నాందేడ్ మరియు కాచిగూడ స్టేషన్ల వద్ద ఒక్కొక్క ఎలక్ట్రికల్ లోకో ట్రిప్ అటెన్షన్ షెడ్‌కు విద్యుత్ సదుపాయాల ఏర్పాట్లు. **సుమారు విలువ:** రూ. 45,16,505.90, **ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సిన బయానా:** రూ. 90,300/-, **పూర్తి చేయాల్సిన కాలం:** 04 నెలలు (నాలుగు నెలలు), **టెండరు తెరచు ప్రదేశం:** సికింద్రాబాద్.

**ఇ-టెండరు ద్వారా టెండరు ముగింపు :** (ఆన్‌లైన్): తేది 20.03.2025న 15.00 గం.కు.

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కొరకు మరియు టెండర్ల దాఖలు కొరకు మా వెబ్‌సైట్ **www.ireps.gov.in** ను దర్శించగలరు.
గమనిక: టెండరు డాక్యుమెంట్లకు ఏదేని సవరణ/మార్పులు/అనుబంధం ఉంటే పై వెబ్‌సైట్‌లో మాత్రమే పోస్ట్ చేయబడతాయి.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ఆర్ఇ/ సికింద్రాబాద్.
**A0242**

**తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in**


# యాదగిరిగుట్ట ఆటో యూనియన్ స్వామివారికి మొక్కులు చెల్లింపు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య
## యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలను అనుమతించి జీవనోపాధి కల్పించిన ఎమ్మెల్యే బిర్లా ఐలయ్యకు ధన్యవాదాలు తెలిపిన ఆటో యూనియన్ సభ్యులు




యాదగిరిగుట్ట. ఫిబ్రవరి 20 ( ప్రజా కలం ప్రతినిధి )

యాదగిరిగుట్ట లో ఈరోజుతో కొండపైకి ఆటోలను అనుమతించి సంవత్సరకాలం పూర్తయినందున కొండపైకి ఆటోలు నడుపుతున్న ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఆటో యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో కొండపైకి ఆటోలు అనుమతించి300 కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన మా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట నిలబెట్టుకొని ఆటోలను కొండపైకి అనుమతించిన సంవత్సర కాలం పూర్తయినందున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు అధ్యక్షులు గుండు సాయిలు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీచేసిన జిల్లా సర్పంచుల ఫోరం కార్యదర్శి బిర్లా శంకర్ మాజీ దేవస్థానం ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ మాజీ ఎంపిటిసి సాదునేని మధుకర్. గుండ్లపల్లి భరత్ గౌడ్. యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్. ఆర్టిఏ నెంబర్ ఆకుల నరసింహ. టౌన్ మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శి బిర్లా శంకర్.

ఆటో యూనియన్ గౌర అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్. మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మా ఎమ్మెల్యే ఐలయ్య కి ఆ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆటో డ్రైవర్లు కొమ్మ గాని సత్యం గౌడ్ అన్నం దాస్ విజయ్ మోహన్ నాయక్ మంగ్యా నాయక్ సురేష్ నాయక్ చియాబాయ్ రాజు హరీష్ గోర్ల నరేష్ రంగ సంతోష్ జమాల్ రంగ శీను తదితర ఆటో కార్మికులు స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# విశాల్‌గౌడ్ సమాజసేవకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డు






ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ కు చెందిన విశాల్‌గౌడ్ సమాజసేవకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డు దుబాయిలో భారత ప్రభుత్వ కేంద్రమంత్రి రామదాస్ అథవలె 40 దేశాల ప్రతినిధులతోపాటు అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో ఆయన చేసిన సామాజిక- రాజకీయ సేవా కార్యక్రమాలకుగాను యువ నాయకుడు, సేవాభావి కెపి విశాల్‌గౌడ్‌కు ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ భారత ప్రభుత్వ కేంద్ర మంత్రి రామదాస్ అథవలే చేతుల మీదుగా గురువారం బహుకరించింది. లండన్‌కు చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాల్లో 2024వ సంవత్సరంలో అత్యుత్తమ సామాజిక సేవలను అందించిన వారిని దుబాయిలోని పామ్ జుమేరియా హెూటెల్‌లో జరిగిన అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఛాంబర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి హమీద్ మొహమ్మద్ బిన్ సాలెం, దుబ్కె వరల్డ్ ట్రేడ్ సెంటర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు మాహిర్ అబ్దుల్ కరీమ్ జుల్ఫర్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ అడ్వోకేట్ సంతోష్ శుక్లా, మిడిల్ ఈస్ట్ అధ్యక్షుడు డా. జితేంద్ర మత్లాని, యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ అల్ మఖ్తూమ్ ఫౌండేషన్ ట్రస్టీ మిర్జా అల్ సాహెగ్, యున్కెటెడ్ అరబ్ ఎమిరేట్స్ వైమానిక దళం కార్యనిర్వాహక డ్కెరెక్టర్ మొహమ్మద్ మాజ్కీ, డా. బహార్ అల్ హూదీ, ఇబ్రహీం యాహూద్ మరియు ఇతరుల సమక్షంలో ఈకార్యక్రమం జరిగిందని ఆయన వివరించారు. కెపి విశాల్‌గౌడ్ 2010 నుంచి సుమారు ఒకటిన్నర దశాబ్ధంగా హైదరాబాదు నగరంలో అనేక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ వచ్చారు. అనేక సంఘటనల్లో ఎప్పుడూ బాధితుల పక్షాన అండగా నిలుస్తూ వచ్చారు.

ముఖ్యంగా ఆయన ప్రతి ఏటా వరదలు వచ్చినపుడు, కరోనా సమయాల్లో రాత్రింబవళ్ళు తన వద్ద వున్న వాలంటీర్లు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా సేవలందించారు. వరదల్లో ఇళ్ళతో సహా నీట మునిగినపుడు వేలాది మందికి రాత్రికి రాత్రే భోజనాలను సమకూర్చడం, తాగునీటిని అందించడం, వారికి తాత్కాలికంగా దుప్పట్లు పంపిణీ చెయ్యడం, తాత్కాలిక పునరావాస కార్యక్రమాలు నిర్వహించడం చేశారు. అయితే వీటన్నింటిని ఆయన ప్రచారానికి దూరంగా బాధితులకు అండగా నిలిచి సమకూర్చడం జరిగింది. వీటికి సంబంధించిన వివరాలు సేకరించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ కెపి విశాల్ గౌడ్‌కు ఇంటర్నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రదానం చేశారు.



# ఆదానీ కోసం దేశాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న మోడీ చర్యలు దుర్మార్గం

## :కూనంనేని సాంబశివరావు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

భారతదేశాన్ని లూటీ చేస్తున్న ఆదానీపై అమెరికాలో నమోదైన అవినీతి, లంచం కేసులో తప్పించడానికే మోడీ ఇటీవల అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం షాపూర్ నగర్ ఏఐటీయూసీ పొట్లూరి నాగేశ్వర్రావు భవన్ లో జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కూనంనేని సాంబశివారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మోడీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృతరాష్ట్ర కౌగిలిగా మారిందని కేవలం వ్యాపారస్తుల కోసం వెళుతున్నాడే కానీ అమెరికాను భారతదేశ పౌరులను సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించకుండా ట్రంప్ ని పొగడడం మోడీకే చెల్లిందని విమర్శించారు. మోడీ విధానాల వల్ల భారతీయులకు అవమానకరంగా మారిందని, అదేవిధంగా దేశంలో మోడీ మత రాజకీయాలకు ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని దుయ్యబట్టారు. కుటుంబ సభ్యులను కూడా విడదీసి పరిపాలన సాగిస్తున్నాడని ఇలా కేవలం తన పదవి కోసం అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి నిన్న మాట్లాడడం సిగ్గు చేటని, ఫామ్ హౌస్ లో ఉండి ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి లేని కెసిఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి గాని కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదని హెచ్చరించారు. ముందుగా తనని ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ అవలంబించిన విధానాలనే అవలంబిస్తున్నారని ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందని, వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి ఎన్నికల నిర్వహించి ప్రజాస్వామ్యయుత వాతావరణాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ వదిలిన చొక్కాలను తొడుక్కొని అనేక నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. వెంటనే అటువంటి విధానాలను సమీక్షించుకొని కమ్యూనిస్టులు సూచించిన విధంగా ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు కచ్చితంగా పోరాడుతారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ ఏర్పడి వంద సంవత్సరాలైన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో పార్టీని పునర్నిర్మాణం కోసం మహాసభ నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితో అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈప్రాంతంలో కుత్బుల్లాపూర్ లో జగద్గిరిగుట్ట ప్రాంతంలో 3000 ఎకరాలను 25వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐకి ఉన్నదని, అదే ఒరవడిని కొనసాగిస్తూ కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కొరకు సిపిఐ చేసిన పోరాట ఫలితంగా 25 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. పరికి చెరువు పరిరక్షణ కొరకు చేసిన ఉద్యమం హైడ్రాధికారులు చెరువును పరిరక్షించడానికి చర్యలు మొదలుపెట్టారని ఇవి సిపిఐ సాధించిన ఫలితాలని, రానున్న రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కొరకు, గురుకుల పాఠశాలల కొరకు ఉద్యమిస్తామని, గాజులరామారంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మేడ్చల్ జిల్లాలో రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీని నిలబెట్టి అనేక స్థానాలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈసందర్భంగా సిపిఐ పార్టీ పతాకాన్ని కార్యాలయం ఎదురుగా ఆవిష్కరించారు. సమావేశానికి ముందు ప్రజా ఉద్యమాలలో అమరులైన వారికి సంతాపాన్ని తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వివిఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ యూసూఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసు రత్నం, జిల్లా సహాయ కార్యదర్శులు జీ.దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, స్వామి, శంకర్, వెంకట్ రెడ్డి, కల్లూరు ధర్మేంద్ర, జె.లక్ష్మీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సత్య ప్రసాద్, బాలరాజ్, శ్రీనివాస్, లొట్టి ఈశ్వర్, జయచంద్ర, లక్ష్మీ నారాయణ, సహదేవ్, నరేంద్ర ప్రసాద్, ప్రమీలా, మాధవిలు పాల్గొన్నారు.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆




# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, ఫిబ్రవరి 20, 2025



### ఎల్ఐసి కార్యాలయం ఎదుట

## ఉద్యోగుల ఆందోళన



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజా కలం) ఎల్ఐసి కార్యాలయం ఎదుట లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసి లో మూడు, నాలుగో తరగతి ఉద్యోగులు మధ్యాహ్నం ఒక గంట సమ్మె చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎల్ఐసి మూడో తరగతి నాలుగో తరగతి ఉద్యోగం నియామకంలో అలాగే భారతీయ జీవిత బీమా సంస్థలు అతిపెద్ద ట్రేడ్ యూనియన్ అయినటువంటి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు కొరకు భారతదేశం అంతటా ఎల్ఐసి కార్యాలయంలో మూడో తరగతి నాలుగో తరగతి ఉద్యోగులు ఒక గంట సమ్మెను నిర్వహించడం జరిగిందని తెలిపారు. త్వరలో మూడో తరగతి నాలుగో తరగతి ఉద్యోగుల నియామకం చేపట్టి సంఘం గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు తిరుక్కోవెల శ్రీనివాస్, కార్యదర్శి కె ప్రభాకర్, రత్నాకర్, బాబుమియా, పి శ్రీనివాస్, రాజేష్ గౌడ్, వాణి మౌనిక, రవీందర్, శ్రీనివాస్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

### - ఇసుక డంపులు స్వాధీనం





మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజా కలం)అక్రమ ఇసుక రవాణా నియంత్రణ కొరకు జిల్లా కలెక్టర్ వచ్చిన ఆదేశాల మేరకు మెట్ పల్లిలో ఇసుక అక్రమ రవాణా పై నియంత్రణకు టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేయగా, వారి ఆధ్వర్యంలో గురువారం అక్రమ ఇసుక రవాణ చేస్తున్న 2 ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని మెట్ పల్లి తాసిల్దారు ఆర్ శ్రీనివాస్ తెలిపారు. అలాగే టాస్క్ ఫోర్స్ టీం అధికారులు 10 ట్రాక్టర్ల ఇసుక డంపులను మెట్ పల్లి పట్టణ శివారులో సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఎవరు కూడా అనుమతి లేకుండా ఇసుక రవాణా చేయకూడదని, అక్రమ ఇసుక రవాణా చేస్తే అట్టి వారిపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోనబడునని శ్రీనివాస్ హెచ్చరించారు.

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

రాయికల్ ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి)

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు

అన్నారు. గురువారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే మండలంలోని ఇటిక్యాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు చేయగా 36మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుముల గ్రామాల్లో విస్తరించాలన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 2036 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మ్యాకల రమేష్, కొమ్ముల ఆది రెడ్డి, బత్తిని భూమయ్య, కాటిపల్లి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు బొడుగం అంజిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, మండలజు శ్రీనివాస్, బెక్కెం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, వైద్యులు ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ లు అందే రంజిత్, కటకం లవకుమార్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, విడిసి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి, నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, కొల్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.




# వేసవికాలంలో నీటి సమస్య రాకూడదు

మేడిపల్లి ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం ప్రజ పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 శాతం ఇంటి పన్ను కచ్చితంగా వసూలు చేయాలని అన్నారు. గురువారం రోజున మేడిపల్లి మండలం లోని ఆయా గ్రామాల వారీగా ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కచ్చితంగా 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని అధికారులకు ఆదేశించారు. మార్చ్ 8 వరకు ప్రతి గ్రామంలో ఇంటి పన్ను వసూలు పూర్తి చేయాలని అన్నారు. రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బోర్ వెల్స్ చేతి పంపు లు 3 హెచ్చి మోటార్స్ సింగల్ ఫేస్ మోటార్స్ ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ



కార్యదర్శులకు ఆదేశించారు. మేడిపల్లి భీమారం రెండు మండలాలు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకువలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నర్సరీలు కంపోస్ట్ యార్డ్ వాటర్ ప్లాంటేషన్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుండి ప్రతి గ్రామంలో ట్రాక్టర్లు తిరగాలని చెత్త సేకరణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో, జివాకర్ రెడ్డి డిపిఓ , మధన్ మోహన్, ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం

### - నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 20 ( ప్రజా కలం) : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవవర్గాల అధ్యక్షులకు, ఈనెల 16 నుండి 18వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్ లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్బంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రణయ్ తేజ మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలకు తోడ్పాటునందించిన మాజీ ఎమ్మెల్యేలు స్వర్గీయ కొమిరెడ్డి రాములు జ్యోతక్కల కృషిని మరువలేనని అలాగే కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తో పాటు నిరంతరం నన్ను వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ నన్ను ముందుకు నడుపుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ చందు, విజయ్ ఆజాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనకు అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్ధవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని గుర్తు చేశారు, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు, అలాగే యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి దివెది జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఖాలీద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్, యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను, తీసుకోవడం జరిగిందని అన్నారు.

### ఇసుక అక్రమ రవాణా పై

# కఠినంగా వ్యవహరించాలి

### - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజా కలం) ఇసుకను అక్రమంగా తరలించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. కోరుట్ల పట్టణ శివారులోని ఏసుకొని గుట్ట ప్రాంతంలో అక్రమంగా మట్టి తవ్వకాలను ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. అక్రమ మట్టి తవ్వకాలు ఉపయోగించిన జెసిబిని ఆ ప్రాంతంలో చూసి దానిని సీజ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకొని గుట్ట ప్రాంతంలో 1254 సర్వే నెంబర్ లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలోనీ పలు విభాగాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులు రిజిస్టర్లను ఇంటి పన్ను రికార్డులను పరిశీలించారు. 100 శాతం ఇంటి పన్ను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో జీవాకార్ రెడ్డి, ఎమ్మార్వో , మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక

ఎండపల్లి, ధర్మారం ఫిబ్రవరి 20 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ కి చెందిన విద్యార్థి కే. అరుణ్ 16వ తేదీన జగిత్యాల జిల్లాలో నిర్వహించి నటువంటి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్ ట్రాయల్స్ లో ప్రతిభ కనబరిచి ఈనెల 20 నుండి 23 తేదీల లో వికారాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కర స్పాండెంట్ జైన సురేష్ కుమార్ మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి పీఈటీ సాయికుమార్ అశ్విని ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు తను రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడానికి సహకరించినటువంటి పీఈటీ లకు పాఠశాల యజమా న్యానికి ఎంపిక అయిన విద్యార్థి కృతజ్ఞతలు తెలిపారు.




### నర్సరీ,సోలార్ ప్లాంట్ ను సందర్శించిన

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి



గొల్లపెల్లి ఫిబ్రవరి 20 ప్రజాకలం ప్రతినిధి మండలంలోని రాపల్లె గ్రామంలోని నర్సరీ,కాంపోస్ట్ షెడ్ ను సందర్శించి, అబ్బాపూర్ గ్రామంలోనీ సోలార్ ప్లాంటును జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ సందర్శించారు ఈ సందర్శనలో భాగంగా మహిళ సంఘలకు సోలార్ ప్లాంట్ నిర్మాణం చేయించినట్లయితే ఎలా ఉంటది అనే వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న ప్లాంటు ద్వారా అవుతున్న విద్యుత్ ఉత్పత్తి, ఎన్ పీడీసీఎల్ పంపిణీ తదితర వివరాలను తెలుసుకొని మహిళా సంఘాలకు ఒక మెగావాట్ శక్తి గల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుంది అని తెలుసుకునుటకు సందర్శించారు .వారి వెంట ఎంపీడీవో రామ్ రెడ్డి అడిషనల్ పీడీ ఐకెపి, ఏపీవో వేణు తదితరులు ఉన్నారు

## స్నేహ హస్తం అందించిన తోటి ఆటో కార్మిక సోదరులు



మంగపేట ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి) ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు కొడారి రాంబాబు భార్య వరలక్ష్మి ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో మరణించగా మల్లూరు కు చెందిన హేమాచల లక్ష్మీ నరసింహా స్వామి ఆటో యూనియన్ సభ్యులందరూ కలిసి తోటి మిత్రుడు రాంబాబు భార్యను కోల్పోయి శోకసంద్రం లో ఉండగా మేమున్నామంటూ తనకు అండగా నిలుస్తూ ఆత్మస్థైర్యాన్ని మేలుకొలుపుతూ తనకు అండగా నిలిచారు. ఆటో కార్మిక కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు ఆధ్వర్యంలో తమ వంతుగా 7000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో కూడా అండగా ఉంటామంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహా స్వామి ఆటో యూనియన్ అధ్యక్షులు ఏంపెల్లి శ్రీను, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు, సభ్యులు గడ్డం సతీష్, గడ్డం నగేష్,గడ్డం చిరంజీవి, గడ్డం శోభన్,నాగరాజు,తక్కల్లపల్లి సతీష్, గడ్డం కోటి,ఆళ్లకుంట సతీష్,రావుల రఘు, మాచర్ల మనీష్,వల్ల పోగు రాము, పూణేం శ్రావణ్,కుమార్,జెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల చూపు కాంగ్రెస్ ఆల్ఫోర్స్ ఉట్కూరి నరేందర్ రెడ్డి వైపు

### - విఎన్ఆర్ టీం సభ్యుడు గోపగోని మల్లేష్ గౌడ్

కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి20:(ప్రజాకలం ప్రతినిధి)ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి విద్యావేత్త ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని పట్టభద్రులు భారీ మెజారిటీతో గెలిపించాలని విఎన్ఆర్ టీం సభ్యుడు గోపగోని మల్లేష్ గౌడ్ పట్టబద్దులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీ రాంపూర్ మండలం గ్రామం లో పట్టభద్రుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపగోని మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపుతో



పట్టభద్రుల ఉద్యోగాల సమస్యలు పరిష్కారం మవుతాయన్నారు. నరేందర్ రెడ్డి పరిచయం అక్కర్లేదని అందరికీ తెలిసిన వ్యక్తి ఎంతో కష్టపడి ఎదిగిన ఆయన విద్యా రంగంలో అందించిన సేవలు మరువలేని అన్నారు. అనేక విద్య సంస్థలు స్థాపించి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా తమ సంస్థల్లో 5 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. మనందరికీ తెలిసినవాడు మనకు దగ్గరగా ఉండేవాడు నరేందర్ రెడ్డి అని మిగతా అభ్యర్థులు గెలిచిన తర్వాత కనబడని అభ్యర్థులని పేర్కొన్నారు. పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు ఆల్ఫోర్స్ ఉట్కూరి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరుతూ పట్టభద్రుల ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ప్రజాకలం

శుక్రవారం, ఫిబ్రవరి 21, 2025

# నివేదికలే కానీ.. అమలు ఎక్కడ

విద్యా సంవత్సరంలో విద్యార్థులకు పరీక్షల కాలం వచ్చేసింది. ఒకవైపు పిల్లలకు పరీక్షల టెన్షన్ పెరుగుతుం టే, మరోవైపు వారి తల్లిదండ్రులలో మాత్రం టెన్షన్ రెండింతలవుతుంది. పిల్లల పరీక్షలతో పాటు, రాబోయే విద్యా సంవత్సరంలో ప్రత్యేకించి ప్రయివేట్ పాఠశాలల్లో చెల్లించాల్సిన ఫీజులపై ఆందోళనతో పేరెంట్స్ ఇప్పటి నుండే సతమతమవుతున్నారు. ఈ టెన్షన్లు ఏటా షరామామూలే అయినా ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్ర ణ కోసం ముందడుగు వేస్తుండడంతో పేరెంట్స్ కొంత ఆశాదృక్పథంతో ఉన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో అడ్డూ అదుపు లేని ఫీజుల కట్టడి కోసం విద్యా కమిషన్ చేసిన సిఫార్సులను చట్టం రూపంలో తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తుందనే వార్తలు కాస్త ఊరట కలిగిస్తున్నాయి. విజ్ఞానం, విలువల కంటే మార్కులకే ప్రాధాన్యితిస్తున్న ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రయివేట్ స్కూళ్లకు ఆదరణ పెరి గింది. తమ కంటే తమ పిల్లల భవిష్యత్ మరింత మెరుగ్గా ఉండాలని కోరుకునే తల్లిదండ్రులు, వారికి తామిచ్చే ప్రధానమైన ఆస్తి మంచిగా చదివించడమే అనే భావనతో ఎంత ఖర్చుకైనా వెనుకాడడం లేదు. ఈ బలహీనతను ఆసరాగా చేసుకొ ని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ముక్కుపిండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న సుమారు 11,500 ప్రయివేట్ స్కూళ్లల్లో ఫీజుల నియంత్రణ కోసం మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ 'తెలంగాణ ప్రయివేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు–2025' పేరిట జనవరి 24న పలు సిఫా ర్సులతో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ బిల్లును చట్టం చేయాలని ప్ర భుత్వ వర్గాలు యోచిస్తున్నట్టు వార్తలు రావడం స్వాగతించాల్సిన పరిణామం. మౌలిక వసతులు లేమితో ఇరుకైన భ వనాల్లో, క్రీడా ప్రాంగణాలు లేకుండా తరగతి గదుల్లో పరిమితికి మించి విద్యార్థుల తో బోధన సాగిస్తున్న ప్రయివేట్ పాఠశాలల్లో విద్యావ్యవస వ్యాపార వస్తువుగా మారిన నేపథ్యంలో ఈ కమిషన్ అనేక సూచనలు చేసింది. పే స్కూల్స్, టెక్నో స్కూల్స్, ఇంటర్నేషనల్, ఈ–టెక్నో, ఒలంపియాడ్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో భారీగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలను కట్టడి చేయడానికి విద్యా కమిషన్ క్షేత్రస్థాయిలో పలు విద్యా సంస్థల యాజమాన్యాలతో, పేరెంట్స్ కమిటీలతో, విద్యావేత్తలతో, నిపుణులతో చర్చించడమే కాక, ఇతర రాష్ట్రాల్లోని విధి విధానాలను కూడా పరిశీలించి ప్రభుత్వానికి విలువైన సూచనలను అందించింది. రాష్ట్రంలోని ప్ర యివేట్ విద్యాసంస్థలు వాటి స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుండి రూ.20 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్టు ఈ కమిటీ దృష్టికి వచ్చింది. గతంలో ఫీజుల ని యంత్రణ కోసం ప్రభుత్వం జీవో జారీ చేసి నా న్యాయపరమైన సమస్యలతో ప్రక్రియ ఆగిపోవడంతో ప్రయివేట్ పాఠశాలల ఆగడాలకు అంతే లేకుండా పోయిందని, గతం లో తిరుపతిరావు కమిటీ సిఫార్సులను ప్ర యివేట్ పాఠశాలలు తుంగలో తొక్కుతు న్నా పర్యవేక్షణ కరువైందని, విద్యా కమిటీని బంధనలను విద్యా సంస్థలు అటకెక్కించినా అడిగే నాథుడే లేరని గుర్తించిన కమి షన్ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసింది. తెలంగాణలో ప్రయివేట్ పాఠశాలలు అధికంగా వసూలు చేస్తున్న ఫీజుల ని యంత్రణకు ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో ఒక రెగ్యులేటరీ కమిషన్, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక రెగ్యులేటరీ కమిషన్లు ఏర్పాటు చేసి వాటికి చట్టబద్ధత కల్పించాలనే ప్రధానమై న సిఫార్సు చేసింది. రాష్ట్ర స్థాయి కమిషన్ చైర్మన్‌గా సుప్రీం కోర్టు/హై కోర్టు రిటైర్డ్ జడ్జి లేదా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చెప్పింది. పాఠశాల యాజమా న్యాల ప్రతినిధులను, రిటైర్డ్ ప్రొఫెసర్లను, విద్యావేత్తలను, విద్యా శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉన్నతాధికారిని, ఒక చార్టెర్డ్ అకౌంటెంట్‌ను సభ్యులుగా నియమించా లి. గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోని పాఠ శాలల ఫీజులను స్టేట్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్, మిగత జిల్లాల్లో ఫీజుల ఖరారు కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో డీఎఫ్ఆర్‌సీ ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించాలని కమిషన్ చెప్పింది. ప్రయివేట్ పాఠశాలలను 5 కేటగిరీలు గా విభజించి, వాటికి వేర్వేరు ఫీజులు ఖ రారు చేయాలని కమిషన్ సూచించింది. ఆయా పాఠశాలలకు ఉన్న స్థలం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హా ళ్లు, క్రీడా స్థలం, ఇతర సౌకర్యాల ఆధారం గా కేటగిరీలు, ఫీజులు నిర్ధారించాలని కమిషన్ పేర్కొంది. ఖరారు చేసిన ఫీజుల వివ రాలను పాఠశాల వెబ్‌సైట్లలో పెట్టి అంతే తీసుకోవాలి. మేనేజ్‌మెంట్లు అడ్మిషన్ ఫీజులు వసూలు చేయకుండా, ట్యూషన్ ఫీజును మాత్రమే తీసుకోవాలని కీలకమై న సిఫార్సు చేసింది. ఎప్పటికప్పుడు ఫీజులకు సంబంధించిన ఆడిట్ నివేదికలను కూడా బహిర్గతం చేయాలని కమిషన్ కీలక సూచన చేసింది. నిర్దేశించిన ఫీజు కంటే అధికంగా వసూ లు చేసే విద్యా సంస్థలపై వెంటనే విచారణ జరిపి మొదటిసారి రూ.లక్ష జరిమానా వి ధించాలి. రెండోసారి ఆ సంస్థ నుండి అదే తప్పిదం పునరావృతమైతే రూ.2 లక్షలు, మూడోసారి రూ.5 లక్షల జరిమానా వే యాలి. అయినా మార్పు రాకపోతే ఆ పా ఠశాల అనుమతులను రద్దు చేయాలనే క ఠినమైన సిఫార్సులను కమిషన్ ప్రభుత్వానికి సూచించింది. పాఠశాలలో ఉండే గ్రం థాలయం, ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ సౌ కర్యాలతో పాటు టీచర్ల విద్యార్హతలు, పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాల నిర్వహణకు అయ్యే ఖర్చుల ఆ ధారంగా ఫీజులు ఉండాలని కమిషన్ స్ప ష్టం చేసింది. అధికంగా ఫీజులు వసూలు చేసే అంశమే కాకుండా విద్యా ప్రమాణాలను పరిరక్షించడం, ఉపాధ్యాయుల సా మర్థ్యం పెంపు, పాఠశాలలపై పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టడం, విద్యా హక్కు చట్టం అమలు వంటి అధికారాలను కూడా కమిటీలకు ఇవ్వాలని కమిషన్ సూచించింది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలుగు రాష్ట్రా ల్లో ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రయివేట్ పాఠశాలలపై సరైన నిఘా లేకపోవడంతో ఫీజులపై కట్టడి లేకుండా పో యింది. ఉదాహరణకు దేశంలోని ఒక ప్ర ముఖ విద్యా సంస్థ ఉత్తరాది రాష్ట్రాల్లో వ సూలు చేసే ఫీజుల కంటే, హైదరాబాద్‌లోని తమ ఫ్రాంచైజీలలో అధిక ఫీజులు వసూలు చేస్తోంది. పిల్లల అడ్మిషన్ల కోసం ప్రయివేట్ స్కూళ్లకు వెళ్తే తల్లిదండ్రులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ ఇబ్బందులు పె ట్టే పద్ధతికి స్వస్తి పలకాలి. ఇప్పటికే అధిక ఫీజుల నియంత్రణతో పాటు విద్యాసంస్థ ల్లో సంస్కరణల కోసం మధ్యప్రదేశ్, గుజ రాత్ ప్రభుత్వాలు చేసిన చట్టాలు సత్ఫలితాలిస్తుండడంతో వాటిని కూడా పరిగణ లోకి తీసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి, సంస్కరణల కోసం 2024 జులైలో మం త్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీ తక్క ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి పలు చర్యలు చేపట్టింది. అందరికీ అందుబాటులో ఉండాల్సిన విద్య కార్పొరేటర్ల చేతిలో ఒక వ్యాపార వస్తువుగా మారిపోవడం దురదృష్టకరం. ప్ర స్తుత పరిస్థితుల్లో చదువును కొనలేక, చదువుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద, మ ధ్య తరగతి వర్గాలకు ఉపశమనం కలిగించేలా ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల ని యంత్రణకు, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం రాష్ట్రంలో ప్రత్యేక చట్టం చేయా ల్సిన ఆవశ్యకత ఉంది. విద్యా కమిషన్ నివేదికపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి రా బోయే విద్యా సంవత్సరం ఆరంభం నాటి కే ఒక చట్టాన్ని తయారుచేస్తే ప్రయివేట్ పాఠశాలల దాష్టీకాల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విముక్తులవుతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే విద్యా శాఖ కూడా ఉండడంతో ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల కట్టడికి, విద్యా వ్యవ స్థలో సంస్కరణలకు ఆయన ప్రత్యేక చొర వ తీసుకొని చట్టం రూపొందించి వీలైనంత త్వరగా అమలు చేస్తారని ఆశతో ఎదురు చూస్తున్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకున్న జంట



గొల్లపెల్లి ఫిబ్రవరి 20 గొల్లపెల్లి ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం లోత్తూనూర్ గ్రామానికి చెందిన కాళ్ళ పోషయ్య , పెగడపెల్లి మండలం బతికెపెల్లి గ్రామానికి చెందిన పండ్ల సంధ్య అను ఇద్దరు గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. వీరి కులం ఒకటి అయిన వారి ప్రేమ పెళ్లికి అమ్మాయి తల్లి తండ్రులు అడ్డు చెప్పడంతో వారు వెల్గటూర్ మండలం కిషన్ రావుపెట గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం గొల్లపెల్లి పోలీసులను జంట ఆశ్రయించగా వారూ అమ్మాయి తల్లి తండ్రులను పిలిపించి మాట్లాడారు. వారూ ఈ పెళ్లిని ఒప్పుకోకుండా పోలిస్ స్టేషన్ నుండి వారూ వెళ్ళిపోయారు. లోత్తునూర్ గ్రామ పెద్దలతో మాట్లాడి వారిని పంపించారు. జంటకు బద్రత అందిస్తామని పోలీసులు తెలిపారు



# వ్యక్తిగత పరిశుభ్రతతోనే రోగాలు దూరం

## - ప్రజారోగ్య పర్యవేక్షణ అధికారిని భాగ్య



పెద్దపల్లి,ఫిబ్రవరి20:(ప్రజాకలం ప్రతినిధి)వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వల్ల రోగాలు దూరమవుతాయని కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రజారోగ్య పర్యవేక్షణ అధికారిని సుక్కభాగ్య అన్నారు. గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఆమె కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన'వారానికో వక్త' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'వ్యక్తిగత పరిశుభ్రత' అనే అంశంపై పిల్లలకు అనేక విషయాలు తెలియజేశారు. పిల్లలు పాటించాల్సిన అనేక జాగ్రత్తలను సూచించారు. పిల్లలు మధ్యాహ్న భోజనానికి ముందు చేతులు ఎలా కడుగుకోవాలో ఆమె ప్రాక్టికల్ గా చేసి చూపించారు. ఆరోగ్య అలవాట్ల గురించి ఆమె పిల్లలకు తెలిపారు. పాఠశాల పిల్లల్లో వివిధ అంశాలపై అవగాహన పెంపొందించేందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య 'వారానికోవక్త' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం విధితమే. అందులో భాగంగా ప్రతి వారం ప్రముఖులు,విషయ నిపుణులను పాఠశాలకు పిలిపించి మధ్యాహ్న భోజన విరామ సమాయంలో పిల్లలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం 'వ్యక్తిగత పరిశుభ్రత' అనే అంశంపై పాఠశాలలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయురాలు కొనుకటి శ్రీవాణి,ఎఎన్ఎం లంక సరిత,ఆశా కార్యకర్త శారద,పిల్లలు,పలువురు పాల్గొన్నారు.

## పాఠశాల పిల్లలకు

# విద్యాసామాగ్రి అందజేత



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 20:(ప్రజాకలం ప్రతినిధి)మండలంలోని ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య తన సొంత ఖర్చులతో పిల్లలకు రూ.3 వేల విలువైన విద్యాసామగ్రిని అందించారు. పాఠశాల పిల్లలకు అవసరమైన పలుకలు,బలపాలు,రాత పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని,పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. ఊషన్నపల్లి పాఠశాలలో పిల్లల మానసిక,శారీరక వికాసానికి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయులు కొనుకటి శ్రీవాణి,పిల్లలు,తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమ శిక్షణ,పట్టుదలతో

# లక్ష్యాన్ని ఎంచుకోవాలి

## - ఎస్సై దీకొండ రమేష్



ఓదెల,ఫిబ్రవరి 20:(ప్రజాకలం ప్రతినిధి)విద్యార్థులు క్రమ శిక్షణ,పట్టుదలతో లక్ష్యాన్ని ఎంచుకోవాలని ఎస్సై దీకొండ రమేష్ విద్యార్థులకు సూచించారు. మండలంలోని పోత్కపల్లి జెడ్పి పాఠశాలలో గురువారం "పోలీసులు మీ కోసం" కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకోరావలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో, పట్టుదలతో లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలని సూచించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి భయానికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలన్నారు. జిల్లాలోనే ఓదెల మండలం విద్యార్థులు 100 శాతం ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ధైర్యంగా ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏ పోటీ పరీక్షల కైనా ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని,విద్యార్థులు ముఖ్యంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య,ఉపాధ్యాయులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ అభివృద్ధి

## అధికారుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం ప్రతినిధి)తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం పెద్దపెల్లి జిల్లా శాఖ ఎన్నికలు గురువారం పెద్దపల్లి జిల్లా పరిషత్ కార్యాలయం లో నిర్వహించారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యాల నిర్వహణ అధికారి కె నరేందర్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా వ్యవహరించాగా,జిల్లా అధ్యక్షునిగా సుల్తానాబాద్ ఎంపీడీవో ఎన్ దివ్య దర్శన్ రావు,ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి ఎంపీడీవో కే శ్రీనివాస్,కోశాధికారిగా ముత్తారం ఎంపీడీవో ఎం సురేష్,ఉపాధ్యక్షులుగా రామగిరి ఎంపీడీవో బి శైలజ,ప్రచార కార్యదర్శిగా ఓదెల ఎంపీడీవో జి తిరుపతి,అసోసియేట్ సెక్రటరీగా పాలకుర్తి ఎంపీడీవో రామ్మోహనాచారి,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎలిగేడు ఎంపీడీవో వై భాస్కరరావు,ధర్మారం ఎంపీడీవో ఐ ప్రవీణ్ కుమార్,లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ముఖ్య కార్యనిర్వహణ,ఎన్నికల అధికారి కె నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా

# అప్డేట్ చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### - జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం ప్రతినిధి)ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు,బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ యూఐడిఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెద్దపెల్లి జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం క్యాంపులు ఏర్పాటు చేయాలని,జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు,జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఎల్ డి ఎం వెంకటేష్,సీఐ ప్రవీణ్ కుమార్,ఇడిఎం.కవిత సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన భద్రత ప్రమాణాలు పాటించాలి..

## - వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ సదస్సులో సుధీర్. జీ




గోదావరిఖని, ఫిబ్రవరి : (ప్రజాకలం ప్రతినిధి)

స్థానిక ఇల్లందు క్లబ్ నందు డి. లలిత్ కుమార్ ఆర్జీ. 1 జనరల్ మేనేజర్ అధ్యక్షతనలో గనులలో పనిచేసే వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ కు భద్రతా అవగాహనపై ఒక రోజు వర్క్ షాప్ కార్యాచరణ ద్వారా ఆచరణాత్మక పనిని చర్చించడానికి గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి సుధీర్ జి. భైసారే, డియంయస్ (మెకానికల్), సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్, బానోతు వెంకన్న, డి డి యంయస్ (మైనింగ్), ఏస్ సి జెడ్, హైదరాబాద్ ఎల్.వి. సూర్యనారాయణ డైరెక్టర్ (ఆపరేషన్స్), సింగరేణి సంస్థ, విశ్వనాద్ బిహేరా డీఎంఎస్ (ఎలక్ట్రీకల్), ఏస్ సీ జెడ్ హైదరాబాద్ రాజ్ కుమార్, జనరల్ సెక్రటరీ ఏఐటియుసి, పెద్ది నర్సింహులు, అధికారుల సంఘం కార్యదర్శి హాజరైయి మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మొదట గనులలో వివిధ కారణాల వలన మరణించిన వారి ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సుధీర్ జి. భైసారే, డి.యం.యస్, సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేస్తూ, ఈ వర్క్ షాఫ్ ద్వారా అవగాహన కల్పిస్తూ సంస్థలో పని చేయుటకు అన్నీ గనులు, డిపార్ట్ మెంట్లలో వివిధ పనులను రక్షణతో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ జాగ్రత్తగా, ప్రమాద రహితంగా పని చేయడంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్‌ల పాత్ర ఎంతగానో ప్రాముఖ్యమైనదని వారికి తగిన శిక్షణను ఇచ్చే ఉదేశ్యంలో, వారి పనులకు సంబంధించిన విషయాలపై అధికమైన అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఒక్క రోజు వర్క్ షాఫ్ నిర్వహించడం జరిగినదని తెలిపారు. అలాగే యూనియన్ ప్రతినిధులు, వ్యక్తుల సందేహాలను పరిగణలోకి తీసుకొని రక్షణపై రాజీ లేకుండా పని చేసి, తగిన చట్టపరమైన జాగ్రత్తలు అమలు పర్చూతు సంబంధిత ప్రదేశాలలో ఎల్లవేళలా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, ఆర్జీ రీజియాన్ కు సంబందించిన ఆర్జీ, 1,2,3, భూపాలపల్లి ఏరియాల జనరల్ మేనేజర్స్ మరియు అన్ని ఏరియా రక్షణ అధికారులు, ఏరియా ఇంజనీర్స్, అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్స్, వర్క్ మెన్ ఇన్స్ పెక్టర్స్, మైనింగ్,మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ కు సంబందించిన తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాల ను పరమర్శించిన మాజీ ఎంపీపీ పిఎస్ఆర్



ధర్మపురి, ఫిబ్రవరి 20 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి, వెల్గటూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు గురువారం రోజున పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎండపల్లి మండలం లోని పాతగూడూర్ గ్రామానికి చెందిన ఉప్పమల్ల రాజేశం ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండలం లోని గొడిశేలపేట గ్రామానికి చెందిన యువరైతు ముస్కు రాజెంధరెడ్డి కొద్ది రోజుల క్రితం బ్రెయిన్ డెడ్ అయి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వెల్గటూర్ మండలం లోని పాశిగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నలిమెల మల్లేష్ నానమ్మ రాజవ్వ ఇటీవల మృతి చెందగా మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఎలుక రాజు యాదవ్, గెల్లు చంద్రశేఖర్ యాదవ్, బొడ్డు రామ స్వామి తంగేళ్లపల్లి చక్రపాణి, గోపు పోచయ్య యాదవ్, లక్కాకుల శ్రీనివాస్, రంగు తిరుపతి గౌడ్, రాందేని కోటయ్య, చిలుముల విలాస్, కోమటిపల్లి అఖిల్, గోపతి నరేష్, మల్లేష్, రాజేందర్ రెడ్డి, సలీం, అజిత్, చింతల అనిల్, రేణు తదితరులు పాల్గొన్నారు.

## బేతంపూడి.మధు ను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్



పాలేరు ఫిబ్రవరి 20( ప్రజా కలం న్యూస్) పాలేరు గురువారం ఖమ్మం రూరల్ మండలం,ఏం వెంకటాయపాలెం కి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు బేతంపూడి.మధు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై,పరాలసిస్ తో బాధపడుతూ,హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది, ఏం.వెంకటాయపాలెం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ, వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.వారికి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,ఖమ్మం రూరల్ మండల నాయకులు నాగండ్ల.ఉపేందర్,పాపిట్ల.శ్రీను,గ్రామ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ,రాజ్ కుమార్,వెంకటేశ్వర్లు,యుగంధర్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల ద్వారా పకడ్బందీ సేవలు అందాలి

- పౌష్టికాహార సరుకులు అంగన్వాడీలకు రెగ్యులర్ గా సరఫరా చేయాలి
- మానసిక వైకల్యం గల పిల్లలను మనో చైతన్య పాఠశాలలో చేర్పించాలి
- ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి
- రామగుండం పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



గోదావరిఖని, ఫిబ్రవరి 20: (ప్రజా కలం ప్రతినిధి)

మహిళలు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పకడ్బందీ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో రామగుండం పరిధిలోని అంగన్వాడి కేంద్రాల పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. ప్రతి సూపర్వైజర్ తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ అవసరమైన పౌష్టికాహారం సెంటర్ కు అందుతుందా, గర్భిణీ మహిళలకు, బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ సక్రమంగా జరుగుతుందా వివరాలు తెలుసుకోవాలని, అంగన్వాడి కేంద్రాలకు పౌష్టికాహార సరుకులను రెగ్యులర్ గా పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. న్యూట్రిషన్ కు సంబంధించి వాస్తవిక పరిస్థితులు నమోదు చేయాలని, ఎంత ఎక్కువ మందినీ గుర్తిస్తే అంత మంచిదని, పోషక లోపంతో బాధపడే పిల్లలకు బాల అమృత్ ప్లేస్ లో అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతినెల పిల్లల బరువు చెక్ చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లలకు అవసరమైన పోషకాలు అందించాలని కలెక్టర్ సూచించారు. మానసిక వైకల్యం గల పిల్లలను ముందుగానే గుర్తించి వారిని మనో చైతన్య పాఠశాలలో జాయిన్ చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో క్రోనిక్ వ్యాధులు గుర్తించిన 14 మందికి జిల్లా వైద్యా శాఖ ద్వారా అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సిడిపిఒ అలేఖ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్



పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు.ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని మంథని ముత్తారం పరిధిలోని ఖమ్మంపల్లి,జిల్లాలపల్లిలోని ఇసుక తరలించే ఇసుక క్వారీలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు.క్వారీని సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.వాహనాల వే బిల్స్,లోడ్ పరిమితిని పరిశీలించారు.ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో ఉంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు.తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని,నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి డా.చేతన,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర,గోదావరిఖని ఏసీపీ రమేష్,మంథని సిఐ రాజు,ముత్తారం ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

### - కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

దళితుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు.గురువారం కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్ అధ్యక్షతన నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశానికి కల్లెపల్లి అశోక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను గుర్తు చేశారు.అంబేద్కర్ అభయహస్తం ద్వారా ఎస్సీ ఎస్టీ



కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.నేటికీ దీనికి సంబంధించిన విధి విధానాలు ప్రకటించకపోవడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలయ్యే పథకాల ఊసే లేదని,సంవత్సర కాలంగా ఎవరికీ ఎలాంటి పథకాలు అందలేదని విమర్శించారు.ఎస్సీ రిజర్వేషన్లు 18 శాతం పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.ఏబీసీడీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని తెలిపారు.ప్రతి నిరుపేద దళిత కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలం 6 లక్షలతో నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యాజ్యోతి పథకం ద్వారా 10వ తరగతి పాసైన వారికి రూ. 10 వేలు,ఇంటర్ పాసైన వారికి రూ.15 వేలు,డిగ్రీ పాసైన వారికి రూ. 25 వేలు,పీజీ పాసైన వారికి రూ.1 లక్ష,ఎంఫిల్,పీహెచ్‌డీ పాసైన వారికి రూ.5 లక్షలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల సంగతి ఏమిటని,బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న అసైన్డ్ భూములు తిరిగి ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలుపై త్వరలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్,సీఐటీయూ నాయకులు సిపెల్లి రవీందర్,కేవీపీఎస్ నాయకులు గద్దల శేఖర్,రాజు,ఇమ్రాన్,సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి సీఐ కి ప్రశంసా పత్రం



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 20 (ప్రజా కలం)ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డు తీసుకున్న మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంస పత్రాన్ని అందజేశారు. గురువారం జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సిఐ నిరంజన్ రెడ్డికి ఈ ప్రశంసా పత్రాన్ని అందించారు. అక్రమ ఇసుక రవాణా తో పాటు గంజాయి, దొంగతనాల కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో సిఐ అనుసరిస్తున్న విధానాన్ని జిల్లా ఎస్పీ నిరంజన్ రెడ్డి ని అభినందించి ప్రశంస పత్రాన్ని అందించారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- పెండింగ్ ఆస్తి పన్ను గడువు లోగా వసూలు చేయాలి
- నగర పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సమీక్ష
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ రామగుండం కార్పొరేషన్ (ప్రత్యేక అధికారి) కోయ శ్రీహర్ష



గోదావరిఖని, ఫిబ్రవరి 20: (ప్రజాకలం ప్రతినిధి)

రామగుండం కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం పురపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్తి పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్, తదితర అంశాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. నగరంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తూ, పూర్తయిన పనులకు బిల్లుల చెల్లింపులు చేయాలని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఆస్తి పన్నులు వసూలు చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం నూతనంగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్ లు పూర్తి స్థాయిలో వినియోగించాలని, నగరంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త సేకరణ సంబంధించి నిర్దేశిత షెడ్యూల్ ఫాలో కావాలని, రోడ్లపై ఎక్కడ చెత్త లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ రామణ్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### శివరాత్రి సందర్బంగా ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి

## నీటిని విడుదల చేయాలి

- గోదావరినది వద్ద నిరసన ప్రదర్శన
- బిజెపి నాయకులు, పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్







గోదావరిఖని, ఫిబ్రవరి 20 : (ప్రజా కలం ప్రతినిధి)

మహాశివరాత్రి ఈ నెల 26వ తేదీన ఉన్నప్పటికీ భక్తులు పుణ్య స్నానమచారించడానికి గోదావరి నదిలో లో నీటి నిల్వలు ఉంచకపోవడంపై బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నది వద్ద బిజెపి ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో దాదాపుగా 3 లక్షల జనాభా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ప్రధాన పరిశ్రమలు అయినటువంటి సింగరేణి ఎన్టీపీసీ జెన్కో లాంటి ప్రధాన పరిశ్రమలు ఉన్నాయన్నారు. తలాపున గోదావరి నది ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడటం విచారించవలసిని విషయమన్నారు. రాబోయే వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకొని కూడా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం భారతీయ జనతా పార్టీ పక్షాన నిరసన తెలుపుతున్నమ్మన్నారు. మహాశివ రాత్రి పండగ ఉన్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, ఇన్చార్జి కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ లు ఈ సమస్యపైన ద్రుష్టి పెట్టకపోవడం సరి కాదన్నారు.దీనిపై వెంటనే స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటి గేట్లు తెరిచి నీటిని వదలాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు జనగామ సాగర్, కార్పొరేషన్ యువమోర్చా అధ్యక్షులు పెద్దపల్లి భాస్కర్ హిందూ భక్తులందరు పాల్గొన్నారు.

## రామాజీపేటలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం



రాయికల్, ఫిబ్రవరి 20 (ప్రజాకలం ప్రతినిధి) : రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో గురువారం ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి చిన్న మైలు అంజిరెడ్డికి మద్దతుగా పలువురు నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పట్టభద్రులను కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి చిన్న మైలు అంజిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఆయన చేపట్టే సేవా కార్యక్రమాలను వివరిస్తూ జోరుగా ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆకుల మహేష్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని నరేందర్ బూతు అధ్యక్షులు పల్లికొండ రవి కిరణ్ ఎనుగంటి నాగరాజు ప్రధాన కార్యదర్శి కంటే భూమేష్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పలువురు యువకులు పాల్గొన్నారు.

## పచ్చీస్ ప్రభారీ సమావేశాన్ని విజయవంతం చేయండి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి
- నేడు పెద్దపల్లి కి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పెద్దపల్లిలో శుక్రవారం జరిగే పచ్చీస్ ప్రభారీ సమావేశంలో పాల్గొంటారని భారతీయ జనతా




పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తెలిపారు.ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 27న జరగబోయే ఉపాధ్యాయ, పట్టాభద్రుల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.దీనిలో భాగంగా జిల్లాలు,నియోజకవర్గాలు,మండలాలులు, గ్రామాలు,బూతులవారిగా ఇప్పటికే ఇంచార్జీలను నియమించినట్లు తెలిపిన ఆయన,ప్రతీ 25మంది ఓటర్లకు ఒక సంపర్క్ ప్రభారీ ఉంటాడని వివరించారు.సంపర్క్ ప్రభారీలకు మార్గనిర్దేశనం చేయడంలో భాగంగా బండి సంజయ్ తో పాటు ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకటరమణా రెడ్డి,పాయల్ శంకర్ హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని కార్యకర్తలునాయకులు,ఎన్నికల ఇంచార్జీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని నందన గార్డెనులో ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని సంజీవరెడ్డి పేర్కొన్నారు.ఈ సమావేశంలో అసెంబ్లీ ఇంచార్జి అరుముళ్ల పోచం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, మండల అద్యక్షులు,పట్టణ అద్యక్షులు బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

- విద్యుత్ వినియోగదారులకు 24/7 సేవలు
- ఫిర్యాదుల కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించండి
- సాంకేతికతను వినియోగించి సత్వర ఫిర్యాదుల పరిష్కారం
- విద్యుత్ సర్వీసుల మంజూరు వేగవంతం
- పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకాటి మాధవ రావు

పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకాటి మాధవ రావు తెలిపారు.సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహించబడుతున్నాయని,జిల్లా విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.సాంకేతికతను జోడించి,సిబ్బందిని పెంచి టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు.టోల్ ఫ్రీ నంబర్ 1912 అని తెలిపారు.ప్రతి ట్రాన్స్ఫార్మర్ పై



టోల్ ఫ్రీ నంబర్ 1912 ను ముద్రిస్తున్నామని అన్నారు.ప్రజల్లోకి విస్తృతంగా ఈ టోల్ ఫ్రీ నంబర్ ను తీసుకువెళ్తున్నామని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్,విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన,బిల్లుల్లో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న,ఫ్యూజ్ ఆఫ్ కాల్స్,విద్యుత్ మీటర్ల మార్పు,అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు,క్యాటగిరి మార్పు,లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు.విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి,స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి,నమోదు తాలూకు సమాచారాన్ని సంబంధిత అధికారికి వెళ్తుంది,అలాగే ఫిర్యాదు దారునికి మెసేజ్ రూపంలో సంబంధిత అధికారికి పంపడం జరుగుతుందని తెలిపారు.అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు.1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు.సమీక్షా చేయడం వలన త్వరిత గతిన పరిష్కారం అవుతాయాని వివరించారు.వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు టోల్ ఫ్రీ 1912 నెంబర్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కబడ్డీలో రాణిస్తున్నప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ నేత టింకు గౌడ్



కంటోన్మెంట్: ఫిబ్రవరి 20 ప్రజాకలం ప్రతినిధి

చదువుతో పాటు క్రీడల్లో రాణించే విద్యార్థులు చాలా అరుదుగా కనిపిస్తారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ఇటు క్రీడలతో పాటు చదువులో కూడా సత్తాచాటారు. వారందరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే అని స్థానిక నాయకుడు టింకు గౌడ్ వెల్లడించారు.హైదరాబాద్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. అండర్ 14 విభాగంలో ఈ విద్యార్థులు పోటీల్లో పాల్గొంటారని వివరణ ఇచ్చారు. బోయిన్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుండి ఆరు మంది విద్యార్థినులు ఎంపికకావడంతో ఇటు స్కూల్, అటు విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నేత సంతోషం వ్యక్తం చేశారు. సబ్ జూనియర్ కేటగిరీలో తులసి,మంగాయమ్మ,విజయ లక్ష్మి,లోహిత, వాసిని,దివ్య లు ఒకే పాఠశాలకు చెందిన వారని బిఆర్ఎస్ నాయకుడు టింకు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కిట్లను అందజేశారు. వికారాబాద్ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని వెల్లడించారు. కాగా బోయిన్పల్లి జిల్లా పరిషత్ పాఠశాల క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలవాలని ఆశాభావం వ్యక్తం చేశఆరు. మరో వైపు వారి కావల్సిన ప్రోత్సాహాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు . అంతే కాదు వారిలో క్రీడల పై ఉన్న ఆశలకు కొత్త ప్రోత్సాహమిచ్చారు. క్రీడాకారులు రాణించడంతో బోయిన్పల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చాముండేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ లీల విద్యార్థులకు మనోధైర్యం నింపారు. కబడ్డీ ఆటలో అనుసరించాల్సిన వ్యూహాలు, మెలుకులను తెలియజేశారు. ఈ సందర్భంగా టింకు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా తమదైన ముద్ర వేయాలని అందుకు తమ సహకారం ఎల్ల వేళలా ఉంటుందని తెలిపారు.





# ఎల్ఐసి ఉద్యోగుల ఆధ్వర్యంలో సమ్మె..

హనుమకొండ ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి

"ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్"పిలుపు మేరకు, ఐసీఈయూ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో బాలసముద్రం, హనుమకొండలోని ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు కార్యాలయంలో ఉద్యోగులు విధులు బహిష్కరించి "లంచ్ కు ముందు ఒక గంట సమ్మె'' చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ICEU వరంగల్ డివిజన్ అధ్యక్షుడు కామ్రేడ్ శ్రీహరి మాట్లాడుతూ ఎల్ఐసి లో సత్వరమే క్లాస్ 3&4 క్యాడర్లలో నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.తద్వారా ఈ పోటీ ప్రపంచంలోని కస్టమర్ల ఆశలకు అనుగుణంగా మెరుగుగా పనిచేయడానికి వీలవుతుందన్నారు. అలాగే ICEU వరంగల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం ప్రభాకర్ సమ్మెను ఉద్దేశించి ప్రసంగిస్తూ, LIC-2020 నోటిఫికేషన్ ద్వారా వెలువరించిన ఎనిమిది వేలమంది ఖాళీలను భర్తీ చేయాల్సి ఉండగా వివిధ కారణాలతో 2700 అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయలేదని వీటితోపాటు ఎల్ఐసి లో ఏర్పడ్డ వేలాది క్లాస్ త్రీ అండ్ ఫోర్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు.ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్,1951 లో కార్మిక సంఘంగా ఆవిర్భవించి,ఎల్ఐసి జాతీయకరణ ఉద్యమాన్ని నడిపి విజయం సాధించిందని తెలిపారు.క్లాస్ త్రీ అండ్ ఫోర్ క్యాడర్ ల లోని మెజారిటీ 87%ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక సంఘం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అని ఎల్ఐసి సంస్థ ఆర్థిక పటిష్టతకై అహర్నిశలు పోరాడుతూ,ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు పాటుపడుతున్న AIIEAను గుర్తింపు సంఘంగా ఎల్ఐసి యాజమాన్యం గుర్తించాలని ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎం ప్రభాకర్ డిమాండ్ చేశారు.సమ్మె కార్యక్రమంను ఉద్దేశించి ICEU వరంగల్ డివిజన్, జాయింట్ సెక్రటరీ కామ్రేడ్ కె నాగభూషణం,కామ్రేడ్ వి కళ్యాణి మరియు ఉమెన్స్ సబ్ కమిటీ కన్వీనర్ కామ్రేడ్ అమ్మాజీ ప్రసంగించారు.

ఈ సమ్మె కార్యక్రమానికి DO బేస్ యూనిట్ అధ్యక్షురాలు సంధ్యారాణి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ DO బేస్ యూనిట్ కార్యదర్శి కామ్రేడ్ శ్రీమికర్ రెడ్డి,ICEU వరంగల్ డివిజన్ కోశాధికారి కామ్రేడ్ రేష్మ ,సీనియర్ కామ్రేడ్ రవీందర్ రావు,కామ్రేడ్ కవిత రవిరాజ్, పద్మజ,సుమ,స్వరూపారాణి, రేణుక,వెంకటరమణ,మోడెం వెంకటేశ్వర్లు,పాపిరెడ్డి,శీలం యాదగిరి, సుధాకర్,కామ్రేడ్ శ్యాంసుందర్ మరియు ఇతర సీనియర్ కామ్రేడ్స్ పాల్గొన్నారు.

## 40 ఏండ్ల పాలనలో ప్రజలకు

# ఏం చేసారో చెప్పాలే..

### - ఓట్లు వేసి ప్రజల గురించి ఆలోచన చేయరా

- విదేశాల్లోనే మీ పరిశ్రమలు..ఇండస్ట్రీలా
- మీ పదవులు చూసి మేము మురిసిపోవుడా
- డీఎస్సార్ ఇండస్ట్రీలు మంథనిలో ఏర్పాటు చేయాలే
- మంథని ఎమ్మెల్యేకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బహిరంగ లేఖ



పెద్దపల్లి,ఫిబ్రవరి 20:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్ల ఒక్క కుటుంబానికి అధికారం ఇస్తే మీ పాలనలో ప్రజలకు ఏం చేసింఢ్లో సమాధానం చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. గురువారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నాయకునిగా,మంథని మాజీ ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గ ప్రజల తరుపున బాధ్యతలను గుర్తు చేస్తూ మంథని ఎమ్మెల్యేకు బహిరంగ లేఖను పంపిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దిళ్ల కుటంబానికి మంథని నియోజకవర్గ ప్రజలు ఎనిమిది సార్లు అవకాశం కల్పించారని ఆయన గుర్తు చేశారు.మంథని ఎమ్మెల్యేగా ఐదో సారి అవకాశం కల్పిస్తే ఐటీ మినిష్టర్ అయ్యారని,ఐటీ మినిష్టర్తో మంథని ప్రాంతానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని బావిస్తే కనీసం ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన కూడా చేయడం లేదన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి అయిన తర్వాత అమెరికా వెళ్లి అక్కడి ఎన్ఆర్ఐలతో సమావేశం ఏర్పాటు చేసి పుట్టిన గడ్డకు మేలు చేయాలని కోరారని,అయితే 40ఏండ్లలో మంథని ఎమ్మెల్యే కుటుంబం పుట్టిన గడ్డకు ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు.కనీసం ధన్వాడ గ్రామంలోని ఒక్క బేంచీ అయినా వేయించారా అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమల శాఖ మంత్రిగా ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య తీర్చాల్సి ఉండగా అవేమీ పట్టించుకోకుండా విదేశాల్లోనే పరిశ్రమలు,ఇండస్ట్రీలు స్థాపించుకున్నారని అన్నారు.ఒక నియోజకవర్గంలో ఒక కుటుంబం 40 ఏండ్లు పాలిస్తే ఆ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, పరిశ్రమలు, ఇండస్ట్రీలు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు మెరుపడుతాయని,కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా ఉందన్నారు.కేవలం మంథని అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు.తాను బిజీగా ఉంటే తన తమ్ముడు ఇక్కడ అందుబాటులో ఉంటూ అన్ని చూసుకుంటాడని మంథని ఎమ్మెల్యే చెప్పాడని,కానీ తమ్ముడు ఏం చేస్తున్నాడో ప్రజలు గమనించాలన్నారు.మంథని ఎమ్మెల్యే,అయన తమ్ముని పేరిట ఆరు కంపనీలో డీఎస్ఆర్ సొల్యూషన్స్,డిటాస్ ల్యాబ్స్,డిటాస్ ఇన్ఫ్రా,స్పైరో ఇన్ఫ్రా, శ్రీపాద టెక్నాలజీస్ డాటా ఫార్మిక్స్లలో మంథని నియోజకవర్గం నుండి ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలన్నారు.బెల్లంపల్లి లాంటి మారుమూల నియోజకవర్గానికి చెందిన ఓ కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయి పుట్టిన గడ్డపై మమకారంతో రెండు సాఫ్ట్వేర్ సంస్థలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తుంటే స్వయంగా సాఫ్ట్వేర్ సంస్థలు కల్గిన మంథని ఎమ్మెల్యే కుటుంబం మాత్రం మంథనిపై మమకారం చూపడం లేదన్నారు.

ముఖ్యంగా నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండలం కాంగ్రెస పార్టీకి మెజార్టీ ఇస్తుందని,అలాంటి కాటారం మండలాన్ని సైతం విస్మరించడం విడ్డూరంగా ఉందన్నారు.నియోజవకర్గ ప్రజల పక్షాన మంథని ఎమ్మెల్యేను లేఖ ద్వారా కోరడం జరుగుతుందని,ఇప్పటికైనా మంథని నియోజకవర్గంలోని మంథనిలో ఒకటి,కాటారంలో ఒకటి ఐటీ కంపనీ,రెండు పరిశ్రమలు ఏర్పాటు చేయించాలన్నారు.ఈ సమావేశం లో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పట్టణ,మండల అద్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు,



# టీచర్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ కు పెరుగుతున్న మద్దతు

### -ఆల్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కీలక ప్రకటన
### -వందశాతం గెలుస్తా.. ఉపాధ్యాయులు, అధ్యాపకులే భరోసా ఇస్తున్నారు
### -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ -సంపూర్ణ మద్దతు తెలిపిన టీజీఏఆర్ఐఈఏ
### సుందర్ రాజ్ యాదవ్ కు మద్దతునిస్తూ ఉమ్మడి ప్రకటన చేసిన ఆల్ రెసిడెన్షియల్ ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు

హనుమకొండ ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాలో ఎక్కడికి వెళ్లిన ఉపాధ్యాయులు,అధ్యాపకులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. వారి అభిమానం, మాటలు వింటుంటే గెలుపుపై వంద శాతం ధీమా వచ్చింది.. దమ్మున్న లీడర్ వచ్చిండని, ఇన్నాళ్లు ఎవరెవరి కోసమో పని చేశామని, ఇప్పుడు మా కోసం కొట్లాడే మీ కోసం తప్పకుండా పని చేస్తామని , కడుపులో పెట్టుకొని గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏస్. సుందర్ రాజ్ యాదవ్ చెప్పారు. తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) ఆయనకు సంపూర్ణ మద్దతు తెలుపారు. గురువారం సుబేదారి లోని ఎస్బిహెచ్ కాలనీలోని సుందర్ రాజ్ యాదవ్ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఉమ్మడి మూడు జిల్లాల్లో చేస్తున్న తన ప్రచారానికి ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు.మా సమస్యలపై కొట్లాడేందుకు అడుగు వేసిన మీరు.. మండలికి వెళ్లాల్సిందేనని చెబుతున్నారన్నారు. విద్యావ్యవస్థ ఇబ్బందుల్లో ఉందని, వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. గురుకుల్లో పని చేసే అధ్యాపకులకు జీ రో టూ జీ రో అకౌంట్ ద్వారా వేతనాలు వచ్చేలా చూస్తానని తెలిపారు.టీచర్ల ఇతర పనులతో సతమతమవుతున్నారని, వారు ప్రశాంతంగా విద్య చెప్పేలా వారి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. గురుకులాల్లో నెలకొన్న అన్ని సమస్యలు నెరవేరుస్తానని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు కోసం పోరాడుతానని, మెరుగైన పెన్షన్ స్కీం వచ్చేలా పోరాడుతానని చెప్పారు.

**భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం**
**- టీజీఏఆర్ఐఈఏ అధ్యక్షుడు నర్సింహుల్ గౌడ్**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏస్.సుందర్ రాజ్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) అధ్యక్షుడు నర్సింహుల్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు తమ టీజీఏఆర్ఐఈఏ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. సుందర్ రాజ్ యాదవ్ మండలిలో ఉండే తామే ఉన్నట్లుగా భావిస్తామని, ఆయన పని తీరుపై మాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. గతంలో తాము ఉపాధ్యాయ సంఘాల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిచిన వారికి మద్దతు ఇచ్చామని, వారు గెలిచిన అనంతరం తమ సమస్యలపై ఏన్నాడూ నోరు మెదపలేదన్నారు.

విద్యావేత్త, స్కూళ్ల అధినేత అయిన సుందర్ రాజ్ యాదవ్ తమ సమస్యలపై నిక్కచ్చిగా కొట్లాడుతారనే నమ్మకంతో ఆయనకు రానున్న ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నామని, ఇది రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అందరి మాట అని చెప్పారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని, గురుకులాల టీచర్లు పని ఒత్తిడి, వేతనాలు సరిగాలేక సతమతమవుతున్నారని, వీటి పరిష్కారానికి మండలిలో కొట్లాడే నాయకుడిగా సుందర్ రాజ్ యాదవ్ ను పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో (టీజీఏఆర్ఐఈఏ) ప్రధాన కార్యదర్శి ఎస్. గణేష్,ఆనంద్, షైన్ కుమార్ యాదవ్, పలు ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆచార్యులు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేటలో షీ టీం అవగాహన కార్యక్రమం

**పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 20, ప్రజాకలం ప్రతినిధి**

మెదక్ నుండి షీ టీమ్ బృందం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శంకరంపేట ఎస్సై శంకర్ మాట్లాడుతూ....సోషల్ మీడియా ప్రభావంతో సైబర్ నేరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఫేస్బుక్, ట్విట్టర్, వాట్సాప్, యూట్యూబ్ మొదలైన వాటితో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వ్యక్తిగత సమాచారాన్ని గాని, వీడియోలను గాని సోషల్ మీడియాతో షేర్ చేయకూడదని, తెలియని వారితో చాటింగ్ చాలా ప్రమాదకరమని కొన్ని ఉదాహరణలు తెలియజేస్తూ విద్యార్థులను హెచ్చరించారు.విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ సత్ప్రవర్తనను కలిగి ఉండాలని తెలియజేశారు కార్యక్రమంలో జిల్లా షీ టీం బృందం విజయ్, ప్రమీల, విజయ రాణి, మండల విద్యాధికారి వెంకటేశం ప్రధానోపాధ్యాయులు విట్టల్, విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు జిల్లా షీ టీం నెంబరు.. 6303923823.



# సైబర్ మోసాలకు చెక్..



ముంబై : సైబర్ నేరాల కట్టడి ఇప్పుడో సవాల్‌గా మారింది. అమాయకులను మోసం చేసేందుకు.. ప్రతీ సందర్భాన్ని అనుకూలంగా మార్చుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. నేడు సామాన్యులకు అతిపెద్ద సమస్య ఆన్‌లైన్ స్కామ్, సైబర్ మోసం. తమ సౌలభ్యం కోసం ప్రతి చెల్లింపు, ప్రయాణ టికెట్ బుకింగ్ నుంచి ప్రతిదీ ఆన్‌లైన్‌లోకి వచ్చింది. క్రమంగా మోసాలకు కొత్త డిజిటల్ పద్ధతులు కనిపెడుతూనే ఉన్నారు. టెలిమార్కెటర్ల ముసుగులో అనేక మోసాలు జరిగాయి. నేటికీ స్కామర్లు ఈ పద్ధతిని ఎక్కువగా అమలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. కానీ ఇప్పుడు స్కామర్లకు చెక్ పెట్టేందుకు ట్రాయ్ సిద్ధమవుతోంది. సామాన్యులను కాపాడటానికి, స్పామ్ కాల్స్, మెసేజ్‌లను నియంత్రించడానికి ట్రాయ్ కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. టెలికాం రంగాన్ని నియంత్రించే ట్రాయ్, ఇప్పుడు స్కామ్ సంఘటనలను ఆపడానికి స్పామ్ కాల్స్, సందేశాలను అరికట్టడానికి సిద్ధమైంది. టెలి మార్కెటింగ్ కంపెనీలు కూడా దీని పరిధిలోకి తీసుకువచ్చేందుకుంది ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా త్వరలో ఒక సంప్రదింపు పత్రాన్ని తీసుకురానుంది. ఇది టెలి మార్కెటర్లను నియంత్రించడానికి ఒక చట్టం కావచ్చు. స్కామర్లు స్కామ్ చేయడానికి సాధారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన పద్ధతి అయిన టెలిమార్కెటింగ్ కాల్స్, రాటూ లను పర్యవేక్షించడానికి నిబంధనలు ఉండవచ్చు. స్పామ్ కాల్స్, సందేశాలను నియంత్రించడానికి ఇప్పటికే ఉన్న నియమాలు ఇంకా వాటి ప్రభావాన్ని చూపించడం లేదు. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ తీసుకువచ్చేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు, ట్రాయ్ ప్రణాళికను టెలికాం కంపెనీలు చాలా విమర్శిస్తున్నాయి. స్పామ్‌ను నియంత్రించడానికి ప్రస్తుతం రూపొందించిన నియమాలు ప్లేయర్‌లు, టెలి మార్కెటర్ల వంటి ప్రధాన వాటాదారులను మినహాయించాయని రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ మరియు వొడాఫోన్ ఐడియా వంటి కంపెనీలు చెబుతున్నాయి. అదే సమయంలో, దీనిపై కొత్త నిబంధనలు ఎప్పుడు తీసుకువస్తామో, అప్పుడు అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని ట్రాయ్ తెలిపింది. వారి ఆందోళనలను తొలగించడానికి కృషి చేస్తామని ట్రాయ్ చెబుతోంది. టెలికాం కంపెనీల అతిపెద్ద ఆందోళన ఏమిటంటే వారు టెలి మార్కెటింగ్, ఇతర ప్లాట్‌ఫామ్‌లకు మౌలిక సదుపాయాల ప్రదాత మాత్రమే. కానీ స్పామ్‌ను ఆపడానికి, అదనపు నియమాలు, నిబంధనలు, నిర్వహణ ఖర్చులను వాటిపై విధించడం జరుగుతుంది. ఇదిలావుంటే, భారతదేశంలో ప్రతిరోజూ 1.5 నుండి 1.7 బిలియన్ల వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. ఈ విధంగా, ప్రతి నెలా దేశంలోని అన్ని టెలికాం వినియోగదారులకు మొత్తం 55 బిలియన్ వాణిజ్య సందేశాలు పంపడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, వీటిలో స్పామ్‌ను గుర్తించడం సంక్లిష్టమైన, ఖరీదైన పని. ఈ నేపథ్యంలో ఆందోళన వ్యక్తమవుతోంది. చూడాలి మరీ ట్రాయ్ తీసుకువచ్చే కొత్త నిబంధనలు ఏమేరకు సామాన్యులకు సైబర్ క్రైమ్ నుంచి రక్షణగా ఉంటాయో..!

# గ్రేటర్ లో వస్తే... తిష్ట వేస్తున్నారంతే...

హైదరాబాద్ : గ్రేటర్ అధికారుల తీరు ఎప్పుడూ చర్చనీయాంశమే. ఏదో ఒక ఫ్రాడ్ బయటికి వస్తూనే ఉంటుంది. దీనికి ఏ స్థాయి అధికారి అయినా అతీతం కాదన్న టాక్ వినిపిస్తోంది. బల్దియా ఆఫీసర్లు నగరవాసులకు వసతులు కల్పించడం, సేవలు అందించడం ఏమో గానీ..ఫుల్ జల్సా చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రేటర్కి వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్..కాస్ట్ లీ ఫోన్లు..ఏసీ కార్లు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారట. ప్రభుత్వ కార్లను సొంతకార్లలాగా వాడుకుంటున్నారన్నట. గ్రేటర్ లిమిట్స్‌లోనే కాదు సిటీ పరిధి దాటి వెళ్లినప్పుడు కూడా ప్రభుత్వ కార్లనే వాడుతున్నారు. ప్రతిరోజు 50 కిలోమీటర్లు తిరగకపోయినా 100 కిలోమీటర్లకుపైగా తిరిగినట్లు డీజిల్ కూపన్లు యూజ్ చేస్తున్నట్లు అలిగేషన్స్ వస్తున్నాయి. గడపదాటకపోయిన మేయర్, డిప్యూటీ మేయర్ల వాహనాలకు కూడా వందల లీటర్ల డీజిల్ వాడుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట. ప్రతి రోజు 15 లక్షల రూపాయలకుపైగా డీజిల్ ఖర్చు చూపెడుతున్నారని బల్దియా కిందిస్థాయి సిబ్బందే చెప్తున్నారు. హాలీడే రోజు కూడా డీజిల్ ఖర్చు అవుతున్నట్లు లెక్కలు చూపుతున్నారట బల్దియా ఆఫీసర్లు. ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న డబ్బులను బల్దియా అధికారులు నీరులా ఖర్చు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అవసరం ఉన్నా లేకపోయినా డిపార్ట్మెంట్ కాకపోయినా గ్రేటర్ లో తిష్ట వేస్తున్న కొంతమంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారట. ఒకసారి బల్దియాకు వచ్చారంటే చాలు ఏసీ క్యాబిన్లు, వేల రూపాయల ఫోన్లు, లక్షల రూపాయల విలువ చేసే కార్లు కావాల్సిందే అంటూ తమ కోరికల చిట్టా విప్పుతున్నారట. బల్దియాలో కార్లతో పాటు ప్రైవేటు కార్లు దాదాపు 750 వరకు ఉన్నాయి. వీటి కోసం ప్రతి నెల కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఇన్నోవాలు..స్కార్పియోలు..బొలెరోలు ఉన్నాయి. వీటికి ఆయా విభాగాల అధికారులకు 200 నుంచి 280 లీటర్ల డీజిల్ ప్రతి నెల సమకూరుస్తుందిగ్రేటర్ ఇందులో చాలామంది ఇంటికి ఆఫీసుకు మాత్రమే కార్లను వాడుతుంటారు. అందుకోసం వారు ప్రతి రోజు 30 నుంచి 50 కిలోమీటర్ల లోపు మాత్రమే తిరుగుతారు. కానీ 100 కిలోమీటర్ల దూరం తిరిగినట్లుగా డీజిల్ కూపన్స్ వాడుతున్నారట. అయితే తిరిగిన కిలోమీటర్ల రీడింగ్ బట్టి కాకుండా..అధికారులు చెప్పే కిలోమీటర్ల లెక్కకే డీజిల్ ఇవ్వడంతో అక్రమాలు జరుగుతున్నాయట. ఎన్ని కిలోమీటర్లు తిరిగారు అని క్యాలిక్యులేటెడ్‌గా ఇష్టం వచ్చినట్లు డీజిల్ కూపన్లు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బల్దియా సమకూర్చిన ఈ కార్ల సౌకర్యాన్ని కొంతమంది అధికారులు తమ టూర్లకు వెళ్లేందుకు కూడా వాడుకుంటున్నారట. ఇక గ్రేటర్ మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్‌కు కూడా ప్రతినెలా 1000 లీటర్ల డీజిల్ వరకు వాడుకునే అవకాశం ఉంది. అయితే ఇందులో ఐఏఎస్ అధికారులు సరైన పద్ధతుల్లో వాహనాలను వాడుతున్నప్పటికీ..మేయర్ డిప్యూటీ మేయర్లు ఎక్కడికి తిరగకపోయినా ఫుల్ డీజిల్ కూపన్లను యూజ్ చేస్తున్నట్లుగ్రేటర్ లో టాక్ వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో మోడల్ కూడా కండక్ట్ అమల్లో ఉన్న రోజుల్లో కూడా ..ఈ ప్రజాప్రతినిధులు 800 నుంచి 900 లీటర్ల డీజిల్ యూజ్ చేసినట్లుగా లెక్కలు చెబుతున్నాయి. మేయర్, కమిషనర్ పేషీల్లో పనిచేస్తున్న కిందిస్థాయి అధికారులకు కూడా కారు సౌకర్యం కల్పించడం చర్చనీయాంశం అవుతోంది. ఇక నగర పౌరుల సేవల కోసం కేటాయించిన కార్లను కొంతమంది అధికారులు తమ కుటుంబ అవసరాల కోసం వాడుకుంటున్నారన్నట. ఆ కార్లతో ఔటర్ రింగ్ రోడ్డు దాటి జిల్లాల్లో కూడా తిరిగిన అధికారులు ఉన్నారట.

సెలవు రోజుల్లోనే కాదు వర్కింగ్ డేస్‌లో కూడా సిటీ లిమిట్ దాటి తిరుగుతున్నారట. గ్రేటర్ కార్లకు వేరే జిల్లాల్లో ఓవర్ స్పీడ్, రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్ చలాన్లు క్రియేట్ అవుతున్నాయంటే.. అధికారులు ఏ రేంజ్‌లో కార్లను మిస్ యూస్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇంతటితో మాత్రమే ఆగకుండా కొంతమంది అధికారులు బల్దియాకు రాగానే తమ సొంత కారును అద్దె కారుగా మార్చుకుంటున్నారు. గ్రేటర్లో పనిచేసినన్నీ రోజులు ఆ కారుకు ఎంచక్కాగా అద్దె రూపంలో డబ్బుల్ని తమ జేబులో వేసుకుంటున్నారు. వీటిన్నింటిని గుర్తించిన కమిషనర్ ఇలంభరితి పూర్తి డిటేయిల్స్ ఇవ్వాలని అధికారులకు నోటీసులు ఇచ్చారు. అయితే ఆఫీసర్లు ఇచ్చే వివరాలు ఆధారంగా బల్దియా కమిషనర్ ఎలా స్పందించ బోతున్నారన్నది ఉత్కంఠ రేపుతోంది.

# రీ సర్వే రాజకీయం..

హైదరాబాద్ : తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. తొలిరోజు రీసర్వేకు మంచి స్పందన వచ్చిందన్నారు అధికారులు. ఈనెల 28వరకు రీసర్వే కొనసాగుతుందని.. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అమలు చేస్తున్నారు అధికారులు. ఆన్ లైన్ తో పాటు ఆఫ్ లైన్ లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుంది తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. తొలి దశ కులగణనలో పాల్గొననివారు తమ ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్, పోస్టల్ పిన్‌కోడ్ లాంటి వివరాలను కాల్ సెంటర్‌కు అందజేస్తున్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సెంటర్స్‌లో వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఆ డీటెయిల్స్ ఆధారంగా సర్వే అధికారులే వారి ఇళ్లకు వెళ్లి వివరాలను సేకరిస్తున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. ఛైర్మన్ నిరంజన్ సహా బీసీ కమిషన్ సభ్యులు.. రాపోలు జయప్రకాశ్, సురేందర్ కూడా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. బీసీ కమిషన్ ఛైర్మన్ చాంద్రాయణగుట్ట కుమ్మరివాడి బస్తీలో తిరిగారు. గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇంటికెళ్లి.. కులగణనలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పించారు. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి 12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది.

కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు..

రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ కులంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీ కులము, మతము జాతి లేనివారంటూ వ్యాఖ్యానించారు. రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్ అని, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్‌ఖాన్ గాంధీ.. రాజీవ్ గాంధీ తండ్రి



ముస్లిం అయితే రాహుల్ గాంధీ కూడా ముస్లిం అవుతారన్నారు. కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి కామెంట్లకు సంజయ్ కౌంటర్ ఇస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కులం, మతం మీద చర్చ జరుగుతుండటం దురదృష్టకరమన్నారు. 1994లో మోదీ కులాన్ని బీసీగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. తండ్రి కులమే కొడుకుకు వస్తుందంటున్న కాంగ్రెస్ వాళ్లు సమాధానం చెప్పాలని.. నరేంద్ర మోదీ పక్కా ఇండియన్ అంటూ పేర్కొన్నారు. 10 శాతం ముస్లింలను బీసీలుగా మార్చారు. బీసీలకు ఇచ్చేది 32 శాతమే. 42 శాతం ఎలా అవుతుందన్నారు. లవ్ జిహాదీ, మత మార్పిడిలకు వ్యతిరేకంగా మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ చట్టం రావాలన్నారు. హిందూ బీసీలకు 42శాతం ఇస్తే కేంద్రం సహకరిస్తుందంటూ బండి సంజయ్ పేర్కొన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కాంగ్రెస్ చేసిన కులగణనను ఒక్క కులసంఘం కూడా ఆమోదించలేదని విమర్శించారు..కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి కులగణన కూడా చిత్తశుద్ధితో చేయడం లేదంటున్నారు బీఆర్ఎస్ నేతలు. బీసీలకు న్యాయం చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి కనిపించడం లేదని ఆరోపించారు..ఇక ఈ రీ సర్వేతోనైనా కులాల లెక్క తేలుతుందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తారా అని కులసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

# జిల్లాలో వైద్య సేవలు అంకిత భావంతో అందించాలి

## - జాతరలు, పుష్కరాల్లో భక్తులకు విస్తృతంగా సేవలు అందించాలి

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్

జయశంకర్ భూపాలపల్లి : వెనుకబడిన అటవీ జిల్లాలోని దళిత గిరిజనులు పేద ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని, మహాశివరాత్రి, సరస్వతి నది పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వచ్చే భక్తులకు విస్తృతంగా అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్ అదేశించారు. బుధవారం ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు. ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు.

గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు.

ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు

చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినారు

ఎన్ సి డి,డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు

పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు

104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు

త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు.

కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, డయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు

పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు.

ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు

ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోస్ చేయాలని ఆదేశించినారు

ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు

24 × 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలని

అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రధమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని ఆదేశించినారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యం శాఖ అధికారుల రివ్యూ మీటింగ్ 17-.02- 25 డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్

ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫోటోలను అందరూ గ్రూపులోపెట్టాలని సూచించారు, ప్రతిరోజు వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలియజేశారు

ఆసుపత్రులకు వచ్చి రోగులకు సరియైన చికిత్స అందించి నమ్మకాన్ని పెంపొందించాలని తెలియజేశారు.

గర్భిణీ స్త్రీలను ఫస్ట్ టైమ్ మినిస్టర్ లో నమోదు చేసుకోవాలని వారికి అన్ని విధములైనటువంటి సేవలను అందించి ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ కి వచ్చినట్లు చూడాలని తెలియజేశారు, వారికి సాధారణ కానుపు జరుగునట్లు చూడాలన్నారు

ఐఎమ్ఆర్,ఎంఎంఆర్ రేటును తగ్గించాలన్నారు

చిన్నపిల్లలకు ఇచ్చినటువంటి వ్యాధి నిరోధక టీకాలు 100% ఉండాలని తెలియజేశారు

క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలని క్షయ వ్యాధిని నమోదు చేయడంలో వెనకబడి ఉన్నామన్నారు, ఇది పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించినారు

ఎన్ సి డి,డయాబెటిక్ హైపర్టెన్షన్ కేసులను గుర్తించి వారికి క్రమం తప్పకుండా మందులు అందించాలని తెలియజేసినారు

పాలిటివ్ కేర్ పేషెంట్ వద్దకు వెళ్లి ఏ విధముగా సర్వీస్ ఇస్తున్నారు అడిగి తెలుసుకున్నారు

104,108, సేవలు ప్రజలకు అందుబాటులో తెలియజేశారు

త్వరలో రాబోతున్నటువంటి మహాశివరాత్రి జాతర మరియు మే లో12 రోజులపాటు జరగనున్న సరస్వతి పుష్కరాలు విజయవంతగా మెడికల్ క్యాంపులుప్లాన్ చేయాలని ఆదేశించారు

కావలసిన యాక్షన్ ప్లాన్ ప్రిపేర్ చేయాలని ఆదేశించారు, టీబి , ఎన్ సి డి, డయాబెటిక్ హైపర్ టెన్షన్, తక్కువగా ఉన్నటువంటి పీహెచ్సీల వారీగా ఎంఓ లను రివ్యూ చేసి పర్ఫామెన్స్ఇంప్రూవ్ చేయాలని ఆదేశించినారు, ప్రతి పీహెచ్సీలలో సబ్ సెంటర్లలో అంగన్వాడి సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలియజేశారు

పీహెచ్సీ ల్యాండ్స్, సబ్ సెంటర్ లాండ్స్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించినారు.

ప్రతి పి హెచ్ సి బయో మెడికల్ వేస్ట్ కు అనుసంధానమై ఉండాలని తెలియజేశారు

ఎప్పటికప్పుడు డేటు అయిపోయినటువంటి మందులను డిస్పోస్ చేయాలని ఆదేశించినారు

ఆశాల యొక్క జాబ్ చార్ట్ ను ఆశలకు తెలియచేయాలిఅని సూచించినారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ క్రింద ప్రతి యొక్క పి హెచ్ సి, సి హెచ్ సిలు నమోదు చేసుకోవాలని తెలియజేసినారు

24 × 7 ఆస్పత్రులలో ఇద్దరూ డాక్టర్లు ఉండాలని

అందుకు కావలసిన ఏర్పాట్లను చూడాలని ఆదేశించినారు, కన్స్ట్రక్షన్స్ ఇష్యూస్ జాస్ మీటింగ్లో రేస్ చేయాలి అన్నారు, ప్రతి పిహెచ్సిలో సబ్ సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలి అన్నారు, ప్రతి పీహెచ్సీల ఉన్నటువంటి ఆర్ ఎం పి లు ప్రధమ చికిత్స కేంద్రము అని బోర్డు పెట్టాలని తెలిపారు, ఆర్ ఎం పి ల యొక్క వివరాలు నిర్దేశించిన నటువంటి ఫార్మేట్లో ఆఫీసుకు అందించాలని ఆదేశించినారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్ , ఎం ఓ లు,డెమో శ్రీదేవి, డి పి హెచ్ ఎన్ ఓ శౌరిల్లమ్మ, సపోర్టింగ్ స్టాఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మద్దతుపై గులాబీలో అయోమయం



హైదరాబాద్ : రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో తమ పార్టీ ఇంకా బలంగానే ఉందని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మాత్రం దూరంగా ఉండిపోయింది. ఎప్పుడంటే అప్పుడు ఎన్నికలకు సిద్ధం అంటూ ప్రకటనలు అయితే చేస్తున్నారు కానీ ఎన్నికల బరిలోని దిగేందుకు మాత్రం సై అనడం లేదు. ఇప్పుడు తెలంగాణలో జరుగుతున్న కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉండడంతో.. ఆ పార్టీలోని నేతలు, కార్యకర్తలు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఎవరి గ్రూప్ పాలిటిక్స్ వాళ్లు చేసుకుంటూ.. తమ ప్రచారాలతో సామాన్య కార్యకర్తలకు పిచ్చెక్కిస్తున్నారు. ఎవరికి మద్ధతుగా నిలవాలో అధిష్టానం స్పష్టంగా చెప్పకపోవడం, జిల్లా స్థాయి నేతలూ ఒక మాట మీదకు రాలేకపోవడంతో.. తలా ఓ దిక్కులో ఇష్టారీతిన ప్రచారం చేసుకుంటున్నారుఎన్నికలు జరగనున్న జిల్లాల్లోని పార్టీ నేతలు గ్రూపులుగా విడిపోయారు. బయటా, సోషల్ మీడియా ద్వారా తమకిష్టం వచ్చిన నేతలకి మద్ధతుగా పోస్టులు పెడుతున్నారు. మరో వారం రోజులైతే ప్రచారం ముగియనుండగా, ఇప్పటికీ.. ఏ అభ్యర్థికి, ఏ ప్రాతిపదికన మద్దతు ఇవ్వాలనే విషయంలో స్పష్టత లేకుండా పోయింది. పైగా.. జిల్లా నేతల్లోనూ ఎవరి దారి వారిదే కావడంతో.. క్యాడర్ మిగతా పార్టీలు, నేతల వైపు ఎవరికిష్టం వచ్చినట్లు వాళ్లు వెళ్లిపోతున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పోటీలో నిలుచోలేదు. పలువురు బలమైన అభ్యర్థులు టికెట్ల కోసం ప్రయత్నించినా.. బీ–ఫాం ఎవ్వరికీ ఇవ్వలేదు. అప్పటి వరకు పార్టీ తరఫున పోటీలో నిలుచోవచ్చని కలలు కన్న అభ్యర్థులు పార్టీ అధిష్టానం తీరుతో అవ్వాక్కయ్యారు. జమిలి వస్తే మనమే గెలుస్తామని ఓ వైపు కేసీఆర్ అదరగొడుతుంటే.. పోటీలో నిలుచునేందుకు సిద్ధమని వస్తున్నా, వద్దని అంటుంటే ఏం అర్థం కాని పరిస్థితి. ఈ అయోమయం తాజాగా జిల్లాల్లో మద్దతు ప్రకటించాల్సిన అభ్యర్థులు ఎవరు అనే వరకు కొనసాగుతూనే ఉంది. పార్టీ నుంచి టికెట్లు ఆశించి భంగ పడిన చాలా మంది మనస్థాపానికి గురయ్యారని చెబుతున్నారు. దాంతో పాటే ఏళ్లుగా పార్టీలో కష్టపడినా గుర్తింపు దక్కని, ఎలాంటి పదవులు లభించని చాలా మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. అలాంటి వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ కీలక నేత, మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఫార్వర్డ్ బ్లాగ్ పార్టీలో చేరిపోయారు. ఆయన ఇప్పటికీ ప్రచారంలో కేసీఆర్ ఫోటోను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇన్నాళ్లూ పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి, తమ అధినేత ఫోటోతో ప్రచారంలో ఉన్నా కానీ.. బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం రవీందర్ సింగ్ కు మద్ధతుగా రావడం లేదని టాక్ నడుస్తోంది. ఆయన మాత్రం కేడర్ అంతా తన వెనుకే ఉన్నారని చెబుతున్నారు. కానీ.. వాస్తవంలో మాత్రం పరిస్థితులు వేరుగా ఉన్నాయని చెబుతున్నారు. జిల్లా పార్టీ నేతలు సైతం ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో.. పార్టీ జిల్లా నేతలు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు మద్దతు ఇస్తున్నారంట. బహిరంగంగానే మద్దతు ప్రకటనలు చేస్తున్న సదరు నేతలు.. సోషల్ మీడియా వేదికగానూ మద్ధతు ఇస్తున్నట్లు పోస్టర్లు క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారు. తొలుత ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించారు. అక్కడ నిరాదరణ ఎదురు కావడంతో బీఆర్ఎస్ కారు ఎక్కేందుకు సిద్ధమయ్యారు. కానీ.. అక్కడా అలాంటి పరిస్థితులే ఉన్నాయని తెలియడంతో చివర్లో బీఎస్పీ పార్టీ చెంతకు చేరి పదవిపై ఆశ పెట్టుకున్నారు. వీరిద్దరు బీఆర్ఎస్ పార్టీ అధినేతలు, కీలక నాయకుల మద్ధతు తమకే ఉందని ప్రచారం చేసుకుంటున్నారు. కానీ.. వాస్తవంలో మాత్రం క్షేత్రస్థాయి కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు ఎలాంటి సమాచారం లేదు. ఇప్పటికే.. వీరిద్దరు బలమైన సపోర్టు ఉన్న నేతలే కావడం, బీఆర్ఎస్ స్థానిక నేతల నుంచి కాస్త మద్ధతు అందుకుంటున్నట్లు చెబుతున్న నేపథ్యంలోనే మరో ఇండిపెండెంట్ అభ్యర్థి శేఖర్ రావు సైతం తనకు బీఆర్ఎస్ పార్టీ అండదండలున్నాయని చెబుతున్నారు. ఆ పార్టీ శ్రేణుల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంత మంది అభ్యర్థులు బీఆర్ఎస్ తమకే మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించినా కానీ.. అధిష్టానం మాత్రం సైలెంట్ గానే ఉంది. దీనితో బీఆర్ఎస్ శ్రేణులు ఇటు ప్రచారం చేయలేక, అటు బహిరంగంగా మద్దతు ఇవ్వలేక అయోమయానికి గురి అవుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల్లో ఏదో ఒక అభ్యర్థికి మద్దతు ఇవ్వాలనే డిమాండ్ క్రమంగా ఆయా జిల్లాల్లో పెరుగుతుంది. అలా చేసి అభ్యర్థుల్ని గెలిపించుకోగలిగితే.. పార్టీ ఇంకా బలంగా ఉందనే సంకేతాలు రాష్ట్ర రాజకీయాల్లోకి వెళతాయని అంటున్నారు. కానీ.. అధిష్టానం పెద్దలు ఏం ఆలోచిస్తున్నారో తెలియన ఆయోమయ స్థితిలో జిల్లా క్యాడర్ కు పెద్ద సమస్యే వచ్చిపడినట్లుందంటున్నారు పార్టీ కార్యకర్తలు.

# కరెంట్ షాక్ తో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

## రైతు కుటుంబాన్ని బలి తీసుకున్న కరెంట్ షాక్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి20:

నిజామాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. కరెంట్ ఫెన్సింగ్ వేసి అడవి పందుల నుంచి పంటను రక్షించుకోవాలనుకున్న రైతు కుటుంబం విద్యుత్‌ఘాతంతో



చనిపోయింది. కరెంట్ వైర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, తల్లి, కొడుకు మృతి చెందారు. విద్యుత్‌షాక్‌తో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ విషాద ఘటన తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలో చోటుచేసుకుంది. గంగారం అనే రైతు పంట చేలో అడవి పందుల బెడద ఎక్కువగా ఉంది. వాటి నుంచి పంటను రక్షించుకోడానికి కరెంట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలనుకున్నాడు. ఈ క్రమంలో పొలం దగ్గర బోరు మోటర్ కరెంట్ వైర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురైయ్యారు. దీంతో రైతు, ఆయన భార్య బాలమణి, వారి కొడుకు కిషన్ అక్కడిక్కడే చనిపోయారు. ఒకే కుటుంబానికి మగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం ఛాయలు అలుముకున్నాయి. బంధువులు తీవ్రం విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఎస్పీ నాయకులు....







ఎల్లారెడ్డి ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో గురువారం బహుజన్ సమాజ్ పార్టీ పట్టణ అధ్యక్షులు మర్లు సాయిబాబా ఆధ్వర్యంలో పలువురు నాయకులు మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉమ్మడి జిల్లాల బీఎస్పీ పార్టీ బలపరిచిన పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ తరపున ప్రచారం నిర్వహించారు. సీరియల్ నెంబర్ 3 లో మొదటి ప్రాధాన్యత ఓటు ప్రసన్న హరికృష్ణ కు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్ ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రసన్న హరికృష్ణ ఎంతో మంది పేద విద్యార్థులకు తన విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించడం జరుగుతుందన్నారు. అతనిని గెలిపిస్తే శాసనమండలిలో పట్టభద్రులు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని అన్నారు. ఆయన వెంట బీఎస్పీ ఎల్లారెడ్డి పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు కుశలగంటి సాయిలు ఉన్నారు.

# విద్యార్థులు చిన్నప్పుడే జీవిత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 20.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని వీరనగర్ గ్రామంలో స్వయం




పరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఇలా చేయడం వల్ల విద్యార్థులలో దాగివున్న నైపుణ్యం, స్టేజ్ ఫియర్ విద్యార్థులలో పోతుందని తెలిపారు. ఒకరోజు ఉపాధ్యాయులు మారిన విద్యార్థులలో జిల్లా విద్యాధికారి ధనుష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వర్షిని ప్రత్యేక పాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష కవిత తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలే నేటి ప్రపంచానికి ఆదర్శం: టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు

గజ్వేల్:20 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

పినాకిని మీడియా ఆధ్వర్యంలో పినాకిని మీడియా సీఈఓ వంశీ శాస్త్రి తండ్రి జ్ఞాపకార్థం పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం శ్రీ విద్యా శక్తి పీఠం రామకృష్ణాపురం – హైదరాబాద్ నందు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు, పాల్గొని వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలే నేటి ప్రపంచానికి ఆదర్శం, మారుతున్న కాలానికి తెలుగు సంస్కృతి, సంప్రదాయాలే నేటి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయనీ మానవాళి మనుగడకి పంచాంగం ఆదర్శం అన్నారు. జ్యోతిష్యం మూఢనమ్మకం కాదని ఆధ్యాత్మికతకు అభ్యున్నతికి పరమార్థ సాధనకు జ్యోతిష్య శాస్త్రమే మూలం అని అన్నారు. పినాకిని మీడియా వంశీ శాస్త్రి నాన్నతో ఉన్న అనుబంధం ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ నాయకులు పంచాంగ విశిష్టతను గురించి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిలుగా దేవి ఉపాసకులు నారాయణ చక్రవర్తి, దడిగం సుధాకర్, వజ్జ సుధాకర్, డా. శ్రీకాంత్ కులకర్ణి,రుద్రవీణ సుబ్రమణ్యం, కురుమేటి శ్రీనివాస్ శర్మ, మంగు రాఘవరావు ,గొట్టిముక్కుల నర్సింహా శర్మ పాల్గొన్నారు.





# 24న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు

## -సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. జర్నలిస్టులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యవర్గం పిలుపునిచ్చింది. హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగింది. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య గత కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ పై నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఫెడరేషన్ ఆఫీస్ బేరర్లు,కార్యవర్గ సభ్యులు ఆయా అంశాలపై దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలతో పాటు తక్షణం పరిష్కరించాల్సిన పలు అంశాలపై పై సమావేశంలో చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశం ఆమోదించిన తీర్మానాలను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య గురువారం మీడియాకు విడుదల చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్యేక రక్షణ చట్టం తదితర డిమాండ్ల పరిష్కారాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సమావేశం డిమాండ్ చేస్తూ తీర్మానించిందని తెలిపారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదనీ,దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలిస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదని వాఖ్యానించారు.జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి కొత్త ప్రభుత్వానికి ఏడాదిగా సమయం ఉన్నా, ఇంత వరకు పరిష్కరించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**25 నుంచి సభ్యత్వ నమోదు**

రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సమావేశం తీర్మాణం చేసింది.అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు జరుగుతుందని, జర్నలిస్టులంతా ఐక్యత, హక్కుల సాధన కోసం ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి భవిష్యత్తు కార్యాచరణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత అన్ని జిల్లాల ఫెడరేషన్ మహాసభలు నిర్వహించాలని, మార్చి 29న రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరపాలని సమావేశం నిర్ణయించినట్లు వారు తెలిపారు. సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కొప్పు నిరంజన్, విజయానంద్,కోశాధికారి రాచమల్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శులు సలీమా, తన్నీరు శ్రీనివాస్, కర్రా అనిల్ రెడ్డి, ఈ. చంద్రశేఖర్, జగదీష్,రాజశేఖర్, మానిక్ ప్రభు,నవీన్,కార్యవర్గ సభ్యులు మణిమాల, కె. పాండురంగారావు ,నాయిని శ్రీనివాస రావు పి నాగవాణి,పరిపూర్ణం, రమేష్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నెక్ట్ టార్గెట్ పంజాబ్

## – రేఖా గుప్తా ఎంపిక బీజేపీ రాజకీయ ప్రనాళిక

## – రేఖా గుప్తాకు కలిసొచ్చిన కమ్యూనిటీ



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి)

ఢిల్లీ ముఖ్యమంత్రిగా మహిళను ఎంచుకోవడం వెనకాల బీజేపీ రాజకీయ ఎత్తుగడ ఉందని తెలుస్తుంది. దేశంలో 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఆ పార్టీ, ఏ రాష్ట్రంలో కూడా మహిళకు అవకాశం కల్పించలేదు.కానీ ఒక్క ఢిల్లీలో మాత్రం మహిళా అభ్యర్థిని మాత్రమే తెరమీదికి తీసుకువచ్చారు.కారణం ఏంటని అందరు ఎదురుచూస్తున్నారా? ఈ నర్ణయం తీసుకోవడ వెనకాల రాజకీయంగా మాంచి ప్రనాళిక ఉందని ఆ పార్టీ నేతలు చెప్పుతున్నారు. నిజానికి రేఖా గుప్తను సీఎం అభ్యర్థిగా ప్రకటించక పోతే బీజేపీకి భవిష్యత్తులో సమస్యలు తప్పని ముందుగానే గుర్తించినట్లు ఆ పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. అందుకోసమే చివరి నిమిషంతో రేఖా గుప్తా పేరును ప్రకటించారు. లేదంట్ మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాలు వచ్చి రోజులు గడిచినా కూడా సీఎం ఎవరు అనేది మాత్రం ప్రశ్నార్థంగా మారినట్లు ఢిల్లీలో కూడా సమస్య తలెత్తేందుకు అవకాశం ఉండేది,కానీ పీఎం నరేంద్రమోడి ,ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు , పార్టీ పెద్దలు కలిసి తీసుకున్న నిర్ణయమే రేఖాగుప్త అని స్పష్టంగా తెలుస్తుంది.

ఢిల్లీ సీఎం మహిళ, బీజేపీ ముందస్తు ప్రనాళిక..

ఆఫ్ రాజకీయాలకు పూర్తి స్థాయిలో చెక్ పెట్టాలని బీజేపీ మొదటి నుండి పావులు కదుపుతోంది. అందులో భాగంగా ఢిల్లీ ఎన్నికల్లో ఆఫ్ ను మట్టికరిపించాలని ప్రనాళికలు రచించింది. దానికి తోడు ఆప్ నేతలు అరవింద్ పై మద్యం కేసు, సీఎం నివాస భవనం కోసం నిధుల వినియోగం ఇలా అనేకం అంశాలు కూడా బీజేపీకి కలిసి వచ్చాయి. దీనితో మొదట ఢిల్లీ లో ఆప్ ను దెబ్బకొట్టి మిగతా రాష్ట్రాల్లో బెద్ద కొట్టాలని బీజేపీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఢిల్లీని దక్కించుకున్న బీజేపీ ఆ తర్వాత పంజాబ్ లో పాగా వేసేందుకు ప్రనాళికలు రచిస్తుంది. పంజాబ్ లో ఆప్ బీజేపీకి గట్టి పోటీనిస్తుంది. దీనితో పంజాబ్ లో కూడా ఆఫ్ ని కట్టడి చేయాలని బీజేపీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇక ఢిల్లీని పాలించిన ఆప్ అరవింద్ తర్వాత అతిశీని అనూహ్యంగా తెరమీదికి తీసుకువచ్చి సీఎం పదవిలో కూర్చోబెట్టిన విషయం తెలిసిందే.కాగా అధే విధానంలో బీజేపీ అనుసమరించిందని చెప్పక చప్పదు.రాజకీయాల్లో బీజేపీకి మించిన పార్టీ మరోటి లేదు.అధికారం కోసం రాష్ట్రాల్లోని రీజనల్ పార్టీలతో పొత్తు పెట్టుకోవడం తర్వాత అధికారంలోకి రావడం శరామాములే.కానీ కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సొంత మెజార్టీలో అధికారం చేపట్టారు. అందులోభాగంగా ఢిల్లీ అధికారం చేజిక్కించుకున్నారు. పంజాబ్ లో కూడా అధికారంలోకి రావాలని బీజేపీ ఉవ్విల్లూరుతొంది. అందులో భాగంగా ఢిల్లీలో మహిళకు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టామని చెప్పి ఎన్నికల్లోకి వెల్లనున్నారు.

బనియా కమ్యూనిటీకి పెద్దపీఠ

రేఖా గుప్తా బనియా కమ్యూనిటీకి చెందిన మహిళా నేత. ఢిల్లీలో గుప్తా, అగర్వాల్ తర్వాత అధికంగా ఉన్నావారు వారే. దీనితో ఆ కమ్యూనిటికిని తృప్తి పరిచితే ఇటు జనం బలం,అటు రాజకీయ బలం కూడా లభిస్తుందని ఆశించారు. అందుకోసం బనియా కమ్యూనిటీకి చెందిన రేఖా గుప్తాకు అవకాశం కల్పించారు.ఇక అరవింద్ కేజ్రీవాల్ కూడా ఇదే కమ్యూనిటీకి చెందినవాడు కావడం కూడా రేఖ గుప్తకు కలిపివచ్చింది. మహిళా లోకానికి పాజిటివ్ సిగ్నల్స్ అందించినట్టవుతుందని బీజేపీ భావిస్తుంది.ఇక ఢిల్లీలో పురుషుల కంటే మహిళలే అధిక సంఖ్యలో ఎన్నికల్లో పాల్గొని ఓట్లు వేశారు. దీనితో ఢిల్లీ రాజకీయాలు అన్ని వారి చుట్టే తిరిగింది. పార్టీలు ఇచ్చిన హామీలు సైతం మహిళలనే టార్గెట్ చేశారు ఇది కూడా ఓ పాయింట్ అని రాజకీయ విశ్లేషకులు తెలిపారు. ఆప్ మహిళా ఓటు బ్యాంకును చెదరగొట్టడం వల్లే బీజేపీకి అపూర్వమైన విజయం దక్కిందని తెలుస్తుంది.





## శివ స్వాములు శ్రీశైలం కు పయనం

తుర్కపల్లి, ఫిబ్రవరి 20(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామాంజనేయ స్వామీ,శివాలయంలో శివ స్వాములు మండల కాల దీక్షను పూర్తిచేసుకొని గురువారం ఉదయం పెండేం నర్సింహులు గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పుట్ట కృష్ణ,పాముల వెంకటేశం, పెండేం నర్సింహ, ఆకుల రమేష్,గడ్డమిది రమేష్,పెండేం బాలరాజు, తరుణి శ్రీహరి,బొయిని రవీందర్,బండారి అశోక్,వల్లపూ అశోక్,తరుణి లహరి, మురళి తదితరులు శ్రీశైలం, కాశీ క్షేత్రాలకు బయలుదేరి వెళ్ళారు

## జగద్గిరిగుట్టలో హైడ్రా

# కూల్చివేతలు

**పరికి చెరువులో హైడ్రా అధికారులు అరకొర కూల్చి వేతలు**

**ఎఫ్ టిఎల్ బఫర్ జోన్లలో నిర్మాణాలను వదిలి,**

**నూతనంగా నిర్మించిన ఇళ్ళనే కూల్చివేత...**



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)


కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. ఈమేరకు గురువారం గాజులరామారం సర్కిల్, జగద్గిరిగుట్ట ను ఆవిరించి ఉన్న పరికి చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారనే పలు ఫిర్యాదులను అందుకున్న హైడ్రా అధికారులు కుత్బుల్లాపూర్ రెవెన్యూ సిబ్బంది సహాయంతో ఇదివరకే చెరువు ఎఫ్టిఎల్ లో నిర్మించిన ఇళ్లను వదిలేసి, నూతనంగా నిర్మించిన బేస్ మెంట్లను తొలగించారు. కొద్ది రోజుల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ 348/1 లో ఆక్రమణలకు పరిశీలించి, ప్రభుత్వ భూమిని కాపాడతామని హామీ ఇచ్చారని, గురువారం ఉదయం హైడ్రా అధికారులు వచ్చి కూల్చివేతలు చేపట్టకుండా, చెరువు పక్కన చెత్తను, బెస్మెంట్లను తొలగిస్తున్నారని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన వాటినే హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కబ్జాదారుల గుండెల్లో రైలు పరిగెట్టినట్టు పలువురు పేర్కొన్నారు. ఇకముందు ఎలా వివరిస్తుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## ఎన్సీఎఫ్ఈ వారి సహకారం తో విడ్స్ మేడిపల్లి సీఎఫ్ ఎల్ ఆధ్వర్యంలో బ్యాంకు లావాదేవీలపై అవగాహన సదస్సు

మేడిపల్లి ఫిబ్రవరి 20 (ప్రజా కలం ప్రతినిధి) ఆర్బిఐ వారి సహకారంతో విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మేడిపల్లి సీఎఫ్ ఎల్ సెంటర్ వారిచే జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ సీ ఎఫ్ ఈ (నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్సియల్ ఎడ్యుకేషన్ )వారి సహకారంతో ఆర్థిక అక్షరాస్యత పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిల్లలకి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఇందులో భాగంగా మేడిపల్లి విడ్స్ సీఎఫ్ ఎల్ కౌన్సిలర్ మహేష్ విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్, విద్యాలక్ష్మి పోర్టల్,సైబర్ మోసాలు,డిజిటల్ అరెస్ట్,సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎన్పి ఎస్ వాత్సల్య, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, పీఎంఈజిపి తదితర అంశాల పట్ల వీడియోల రూపంలో చూపించి వివరించారు.ఈ కార్యక్రమం లో మేడిపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్,నవీన్, మహేష్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# బడా దొంగలు సాఫ్ట్ చోరీలు......

## జగద్గిరిగుట్టలో అద్దె కారుల కుంభకోణం....

## మోసగాడిని అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు....

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

బడా దొంగలు సాఫ్ట్ చోరీలకు పాల్పడుతున్నారు. నయా వెూసాలను ఎంచుకుంటూ మార్కెట్ లో జనాలకు నిద్ర లేకుండా చేస్తున్నారు. బాలానగర్ డీసీపీ కె సురేష్ కుమార్ విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం సిఆర్. నం. 86/ 2025, యు/ఎస్ 318(4), 316(2), 351(2) బిఎన్ఎస్ ఆఫ్ పిఎస్ జగద్గిరిగుట్ట సిఆర్. నం. 90/2025, యు/ఎస్ 318(4), 316(2), 351(2) బిఎన్ఎస్ ఆఫ్ పిఎస్ జగద్గిరిగుట్ట, సిఆర్. నం. 101/2025, యు/ఎస్ 318(4), 316(2) బిఎన్ఎస్ ఆఫ్ పిఎస్ జగద్గిరిగుట్ట ఈ కేసు 27.01.2025 ముందు 19:20 గంటలకు జగద్గిరిగుట్టలోని దేవేందర్ నగర్లో జరిగిందని, అదే రోజున నివేదించబడిందని, ఫిర్యాదుదారుడు శశిధర్ తన కారును యజమాని విశ్వ ఫణీంద్ర ప్రాతినిధ్యం వహిస్తున్న VVV కార్ టూర్స్, ట్రావెల్స్కు 04.11.2024న అద్దెకు ఇచ్చానని, నెలకు రూ. 23,000/- అద్దె మొత్తంతో ఇచ్చానని పేర్కొన్నాడు. విశ్వ ఫణీంద్ర రెండు నెలలుగా చెల్లింపులు చేశాడు. కానీ జనవరి 2025కి చెల్లించడంలో విఫలమయ్యాడని, శశిధర్ తన డబ్బును లేదా తన వాహనాన్ని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసినప్పుడు, విశ్వ ఫణీంద్ర వాయిదా వేస్తూనే ఉన్నాడని, తరువాత, 23.01.2025న మధ్యాహ్నం 12:40 గంటలకు, శశిధర్ దేవేందర్ నగర్లోని నిందితుడి కార్యాలయాన్ని సందర్శించాడు. అప్పటికే మూసివేయడం చూసిన శశిధర్ నిందితులు చెల్లింపులు చేయకుండా బహుళ వాహనాలతో పరారీలో



ఉన్నారని, మోసపూరిత కార్యకలాపాలకు సంబంధించి విశ్వ ఫణీంద్రపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఫిర్యాదుదారుడు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.

ఈకేసులో A1: జగద్గిరిగుట్ట నివాసి, అప్పరి విశ్వ ఫణీంద్ర డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

A2: చివకల రమణ బొంతల వెంకట రమణ (అజ్ఞాతవాసి). A3: జక్కంశెట్టి సత్యనారాయణ (అజ్ఞాతవాసి )ఎ4: రెడ్డి వెంకటేష్ (అజ్ఞాతవాసి). దొంగతనాలకు పాల్పడే విధానం విశ్వ ఫణీంద్ర అనుమతి లేకుండా VVV కార్స్ టూర్స్ ట్రావెల్స్ను నిర్వహించాడు. నెలవారీ అద్దె చెల్లింపులను హామీ ఇచ్చి బాధితులతో వాహన లీజు ఒప్పందాలు కుదుర్చుకున్నాడు. ప్రారంభంలో, అతను రెండు నుండి మూడు నెలలు వాయిదాలు చెల్లించాడు. కానీ తరువాత చెల్లింపులు ఆపివేసాడు. సహచరులతో కుమ్మక్కై, విశ్వ ఫణీంద్ర కొన్ని వాహనాలను తనఖా పెట్టి, మరికొన్నింటిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో తక్కువ ధరలకు విక్రయించాడు. బాధితులు వారి వాహనాలు లేదా అద్దె చెల్లింపులను డిమాండ్ పెరిగినప్పుడు, అతను తప్పించుకున్నాడని, చివరికి తన కార్యాలయాన్ని మూసివేసి పారిపోయాడని పోలీసులు తెలిపారు.

విశ్వ ఫణీంద్ర తన స్వగ్రామంలో పుట్టి పెరిగాడు. అతని తల్లిదండ్రులు రైతులు, అతనికి ఇద్దరు అక్కలు ఉన్నారు. వారు వివాహితులు అతను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. పరీక్షలు పూర్తి వ్రాయలేదు. 2017లో భారతదేశానికి తిరిగి రాకముందు అతను ఖతార్లో కారు డ్రైవర్గా పనిచేశాడు. దుర్గలక్ష్మిని వివాహం చేసుకుని, మళ్ళీ ఖతార్కు వెళ్లిపోయాడు. తరువాత తిరిగి వచ్చాడు. తన కుటుంబాన్ని హైదరాబాద్కు మార్చి VVV కార్స్ టూర్స్ ట్రావెల్స్ను ప్రారంభించాడు. A2 నుండి A4 వరకు సహకారంతో, బాధితుల నుండి వాహనాలను లీజుకు తీసుకొని, ప్రారంభ చెల్లింపులు చేశాడు. తరువాత వాటిని తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో విక్రయించాడు. ఆ డబ్బును వ్యక్తిగత విలాసాలు ఖర్చుల కోసం ఉపయోగించాడు. నిందితుడుపై ఇదివరకే Cr. No: 15/2025, U/s 318(4) BNS of PS Kallur, Khammam District. Cr. No: 25/2025, U/s 318(4) BNS of PS Kallur, Khammam District. దొంగిలించిన వాహనాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 1) ఇన్నోవా క్రిస్టా

2) మారుతి ఎర్టిగా మూడు

3)మారుతి స్విఫ్ట్ డిజైర్ 13

4)మారుతి బ్రీజా ఒకటి

5)మారుతి బాలెనో ఒకటి

6)మారుతి సెలెరియో ఒకటి 7) హెూండా 20 ఒకటి, 8) హెూండా అమేజ్ ఒకటి, 9) నిస్సాన్ మాగ్నైట్ రెండు, 10) టాటా టిగోర్ ఒకటి, 11) వ్యాగన్ ఆర్ ఒకటి మొత్తం 26 వాహనాలు వాటి విలువ 2.5 కోట్ల రూపాయలు ఉన్నట్లు వెల్లడించారు. ప్రశంసలు: బాలానగర్ జోన్ డీసీపీ కె. సురేష్ కుమార్ ఐపీఎస్, బాలానగర్ డివిజన్ ఏసీపీ జి.హనుమంతరావుల మార్గదర్శకత్వంలో, ఈ కేసును సిఐ కె.నర్సింహ, డిఐ ఎం.అంజయ్య, డిఐ, ఎస్ఐ కె.శంకర్, ఎఎస్ఐ ఎం.వి. రమణ, ఎఎస్ఐ, క్రైమ్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పిఎస్ కు చెందిన కె. అంజిబాబు (హెచ్ సి) కె. పురందాస్ (హెచ్ సి) కె. నరేష్ కుమార్ (పిసి), చిరంజీవి (పిసి), నరేష్ (పిసి)లతో కలిసి విజయవంతంగా ఛేదించారు. వారి ప్రశంసనీయమైన పని తీరును గుర్తించి తగిన విధంగా రివార్డులు అందిస్తామని డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు.

## కలెక్టర్ వాహనానికి వర్తించిన నిబంధనలు


# ఆర్డీవో వాహనానికి వర్తించవా ?

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్ వెహికల్ కు నెంబర్ ప్లేట్ ఉండి జీరో చలాన్లు**

**- ఎల్లారెడ్డి ఆర్ డి ఓ వెహికిల్ పై రూ. 13,590 కూడిన 14 పెండింగ్ చలాన్లు**

**- నెంబర్ ప్లేట్ కనిపించకుండా తిరుగుతున్న ఆర్డీవో వాహనం**

**- చూసి చూడనట్లు వదిలేస్తున్న పోలీసులు**







నెంబర్ ప్లేట్ ఉన్న కలెక్టర్ వాహనం.

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి : అది ఓ రెవెన్యూ డివిజనల్ అధికారి వాహనం. దానిపై రూ. 13,590 తో కూడిన 14 పెండింగ్ చలాన్లు ఉన్నాయి. దానికి తోడు నెంబర్ ప్లేట్ కనిపించకుండా రెవెన్యూ డివిజనల్ అధికారి అని రెడ్ కలర్ తో కూడిన బోర్డు ఏర్పాటు చేసుకొని ప్రయాణించడం జరుగుతుంది.

వివరాల్లోకి వెళితే... కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్డిఓ స్కార్పియో వాహనం టిఎస్ 17 బి 8009 అనే నెంబర్ ప్లేట్ కలిగి ఉంది. అయితే ఈ వాహనానికి ముందు భాగంలో నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసినప్పటికీ దానిని కనిపించకుండా రెవెన్యూ డివిజనల్ అధికారి అని ఎరుపు రంగు నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం విశేషం. అంతేకాకుండా వెనుక భాగంలో పూర్తిగా నెంబర్ ప్లేట్ తొలగించడం జరిగింది.

గురువారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక ఆర్డిఓ హాజరయ్యారు. ఈ క్రమంలో మున్సిపల్ కార్యాలయం ముందు రెండు వాహనాలు పక్కపక్కన నిలిపి ఉంచారు. జిల్లా కలెక్టర్ వాహనానికి నెంబర్ ప్లేట్ ముందు వెనుక భాగాల్లో ఉండగా, ఆర్డీవో వాహనానికి ముందు నెంబర్ ప్లేట్ ఉన్నప్పటికీ కనిపించకుండా బోర్డు ఏర్పాటు చేసి వెనుక భాగంలో పూర్తిగా నెంబర్ ప్లేట్ లేకపోవడం కనిపించింది. ఈ నెంబర్ ప్లేట్ ను గూగుల్ లో తెలంగాణ పోలీస్ ఈ చలాన్ లో చెక్ చేయగా 2019 మార్చి 19 నుండి 2023 మార్చ్ 21 వరకు 14 పెండింగ్ చలాన్లు ఉన్నాయి. మొత్తం 13,590 రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఇవన్నీ కూడా ఓవర్ స్పీడ్ డేంజర్ డ్రైవింగ్ పేరిట ఉండడం విశేషం. ఒక సాధారణ వ్యక్తి హెల్మెట్ ధరించకపోతే గాని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా గాని, బండి నెంబర్ ప్లేట్ లేకుండా గాని రోడ్డుపై ప్రయాణిస్తే ఆపి ఎన్నో ప్రశ్నలు అడిగి ఫైన్లు వేసే పోలీసులు ఓ రెవెన్యూ డివిజనల్ అధికారి వెహికల్ పై ఉన్న పెండింగ్ చలాన్లను చెక్ చేయకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇది చూసిన పలువురు ప్రజలు సాధారణ ప్రజలకు ఒక న్యాయం ప్రభుత్వాధికారులకు మరో న్యాయమా అని చర్చించు కుంటున్నారు. సాక్షాత్తు జిల్లా కలెక్టరే నెంబర్ ప్లేట్ కనిపించేటట్టు తన వాహనానికి జిల్లా కలెక్టర్ అని బోర్డు ఏర్పాటు చేయగా డివిజనల్ స్థాయి అధికారి ఆర్డిఓ ముందు భాగంలో తన వాహనానికి నెంబర్ ప్లేట్ ఉన్నప్పటికీ దానిని కనిపించకుండా ఎరుపు రంగు బోర్డు ఏర్పాటు చేయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

నెంబర్ ప్లేట్ లేని ఆర్డీవో వాహనం




## సీఎం సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### -మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,ఫిబ్రవరి20, (ప్రజా కలం ప్రతినిధి)

ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ యాదవ నగర్ కు చెందిన పి రవితేజ కు మంజూరైన లక్ష



రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్,నాయకులు మేకల రాము యాదవ్,రెబ్బ వాసు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వెస్ట్ కృష్ణ నగర్ లో సీసీ రోడ్ల మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్.



మల్కాజిగిరి,ఫిబ్రవరి20, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి డివిజన్ ఆంధ్ర బ్యాంకు,వెస్ట్ శ్రీ కృష్ణ నగర్ లో దాదాపు 15 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్ పనులను మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించాలని అధికారులను కోరారు. మల్కాజిగిరి డివిజన్ 80% పైగా సీసీ రోడ్డు పనులను పూర్తి చేశామని, మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో డి.ఈ మహేష్,ఏ.ఈ నవీన్, రమేష్,నరేష్,రామకృష్ణ, నవీన్,నర్సింగ్ రావు, లక్ష్మన్,నందు,రవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరే ఉపాధ్యాయుడైన వేళ

- టీజీ టీ డబ్ల్యూ ఆర్ జె సి గర్ల్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్
- పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను పరీక్షించిన వైనం
- వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధ్యాపకులకు ఆదేశాలు





ఎల్లారెడ్డి ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి : ఆయన ఓ జిల్లా పాలనాధికారి. స్వయంగా ఆయనే ఉపాధ్యాయుడిగా మారి పదవ తరగతి గదిలోకి వెళ్లి చాక్పీస్ చేతబట్టి విద్యార్థుల ప్రతిభా పాటవాలను పరీక్షించారు. గణితానికి సంబంధించిన ఓ ప్రశ్నను బోర్డ్ పై రాసి విద్యార్థుల నుంచి జవాబును రాబట్టారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థుల చదువు, వార్షిక పరీక్షల సన్నద్ధత, భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఉత్తర్ణత శాతం వివరాలు అడిగారు. ఈ సంవత్సరం కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేసుకోవాలని అధ్యాపకులను ఆయన ఆదేశించారు. విద్యార్థినిలు పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలని సూచించారు. వచ్చే సంవత్సరం ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించాలని ఆయన విద్యార్థినిలకు సూచించారు. విద్యార్థులతో శానిటేషన్ పోస్టర్ ను , మాథ్స్ , ఫిజికల్ సైన్స్ కు సంబంధించిన ప్రశ్నలు బోర్డుపై రాయించి వారి నుండి జవాబులు రాబట్టారు. అనంతరం పలువురు విద్యార్థినులకు నోట్బుక్స్ పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసిల్దార్ మహేందర్, మండల విద్యాధికారి వెంకటేశం, ఇన్చార్జ్ ఎంపీడీవో ప్రకాష్, పాఠశాల ప్రిన్సిపాల్ సావిత్రి, అధ్యాపకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

### - ఎల్లారెడ్డి లో మున్సిపల్ అధికారులతో సమీక్ష, డంపింగ్ యార్డ్ పరిశీలన





ఎల్లారెడ్డి ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి : ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీరు, పారిశుధ్యం, పన్నుల వసూళ్ల తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతీరోజూ నిరంతర నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన పక్షంలో బోర్ వెల్స్ మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. పట్టణంలో రద్దీ ప్రదేశ్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిరంతరం కొనసాగించాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రతీ రోజూ నిర్వహించాలని, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ లో సెగ్రిగేషన్ షేడ్ లో విడివిడిగా సెగ్రిగేట్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 12 వార్డ్ లలోని చెత్తను 7 వాహనాల ద్వారా సేకరిస్తున్నామని మున్సిపల్ కమిషనర్, సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. పారిశుధ్య సిబ్బంది వేతనాలు సక్రమంగా చెల్లించాలని, ఈ.పి.ఎఫ్., ఈఎస్ఐ చెల్లించాలని తెలిపారు. అనంతరం మిషన్ భగీరథ, అమృత్ పథకం క్రింద చేపడుతున్న పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. లీకేజీలను సత్వరమే మూసివేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించి సంరక్షించాలని ఆయన ఆదేశించారు. అనంతరం డి.ఆర్.సి.సి. కేంద్రం, సెగ్రిగేశన్ షేడ్ లను కలెక్టర్ పరిశీలించారు. కంపోస్టు ఎరువును వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ రమేష్, తహసీల్దార్ మహేందర్, ఇన్చార్జి ఎంపీడీఓ ప్రకాష్, పలు శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డా. బిఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదురుగా శివాజీ ఫ్లెక్సీ.

### - ఎస్సి, బిస్సి కులాల మధ్య గొడవ - పోలీసుల పీకేటింగ్ తో ప్రశాంతత.





నిజామాబాద్ ఫిబ్రవరి 20 ప్రజా కలం ప్రతినిధి :

నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ఎదురుగా మున్నూరుకాపు కులానికి చెందిన (కుమ్మరి, మల్లెల)రెండు సంఘాల సభ్యులు శివాజీ ప్లెక్సీ పెట్టడం తో గురువారం రోజు ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి అడ్డుగా ఉన్న ఫ్లెక్సీ తొలగించాలని మాల,మాదిగ కులస్తులు బడా భీంగల్ గ్రామభివృద్ధి కమిటీ కి విన్నవించుకున్నారు. విడిసి చెప్పినగాని వినలేరు. మాల మాదిగ కులాల కుటుంబాల సభ్యులు పోలీసులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కి సమాచారమందించారు. పోలీసులు రాగానే ఫ్లెక్సీ తొలగించి, అక్కడే డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు నీటి కుండీ నిర్మించాలని పట్టు బట్టి నిర్మాణాన్ని ప్రారంభించారు. పోలీసులు నివారించిన పోలీసులను తోసివేస్తూ నిర్మాణం చేయడంతో పోలీసులకు, కాపు కులస్తులకు మధ్య పెద్ద తోపులాట జరిగింది. మాల మాదిగ కులాల సభ్యులు అక్కడే ఉన్నా కూడా,గొడవ జరుగవద్దని శాంతియుతంగా కూర్చున్నారు. పోలీసులు పోలీస్ బలగాన్ని దింపి, నిర్మాణన్ని ఆపేసి అక్కడే పీకేటింగ్ వేశారు. బడా భీంగల్ లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన వారిపై భీంగల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. డా. బిఆర్ అంబేద్కర్ ను అవమాన పరిచేలా చేస్తున్నావారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ మాల మాదిగ 500 కుటుంబాల సభ్యులు మాకు న్యాయం చేసి దోషులను చట్టపరంగా శిక్షించాలని కోరారు. డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు జరుగుతున్న వివాదం తెలుసుకొని మండల దళిత నాయకులు గడాలా ప్రసాద్, మేకల శ్రీనివాస్, భీమా రవీందర్, బట్టు అనిల్, గట్టు రతన్ లు మద్దతుగా నిలిచారు. బాల్కొండ నియోజకవర్గం డా. బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఇంచార్జ్ జిన్న జనార్ధన్ బడా భీంగల్ దళితులకు మద్దతు తెలిపి, ఎస్సీలపైకి కాపువారిని రెచ్చ గోడుతున్న వారిపై కేసు నమోదు చేయాలనీ భీంగల్ సీఐ పి సత్యనారాయణ, ఎస్సై జి మహేష్ లను కోరారు.



### జర్నలిస్టు యాదగిరిపై దాడిని ఖండించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు

# చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్






కంటోన్మెంట్ ఫిబ్రవరి 20 ప్రజాకలం ప్రతినిధి

సమాజ హితం కోసం పాటుపడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం అక్షరతో యుద్ధం సాగిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం సిగ్గుచేటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( TWJF) రాష్ట్ర కార్యదర్శి ఈ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఈ నెల 18 మన తెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ యాదగిరి పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సికింద్రాబా ద్ జర్నలిస్టులతో కలిసి తుకారంగేట్ పోలీస్ స్టేషన్ సీఐ శంకర్ నాయక్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, రాజశేఖర్ లు మాట్లాడు తూ విధి నిర్వాహణలో భాగంగా సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లిన యాదగిరి పై దాడి జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘటనపై సీఐ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజశేఖర్, సత్యం గౌడ్,మహేందర్, కిరణ్,అనిల్, ప్రవీణ్,యాదగిరి గౌడ్,మాణిక్యారావు తదితర పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు.






Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com